www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 01 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 272 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



### బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.



### 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

- భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు): మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో 2 లో..

# రక్షణ రంగంలో దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం

- సీఎం రేవంత్

- జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చి బౌలి స్టేడియం లో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్-2025
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్






(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28
రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు,దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను కోరారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను





రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్,అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ 2 లో..

# సొరంగ ప్రమాదంలో 8మంది సజీవసమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది





నాగర్‌కర్నూలు, ఫిబ్రవరి28 ( వెలుతురు): శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల 2 లో..

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

- ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్
- మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ
- తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం



హైదరాబాద్, ఫిబ్రవరి28 ( వెలుతురు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు 2 లో..

# సంక్షేమం-అభివృద్ధి మా ప్రభుత్వం లక్ష్యం

- ఉప ముఖ్యమంత్రి భట్టి

- కార్య క్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు




(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28:
సంక్షేమం.అభివృద్ధి మా ప్రభుత్వ ఆకాంక్ష అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,వ్యవసాయ రంగానికి పెద్దపీట రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్నామని భట్టి తెలిపారు స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి 6,000 కోట్లు. 2 లో..

# కుల గణన సర్వే ముగింపు

- మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో..

# కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

- విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి
- లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం



2 లో..

## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు): రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. 2 లో..



# సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

- ఇతర హామీలకు ఎగనామం
- బడ్జెట్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల

విజయవాడ,ఫిబ్రవరి28( వెలుతురు):




కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని 2 లో..

# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
- నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు
- పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
- ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి రూ..4,332 కోట్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
- గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
- జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
- ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి
- గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం
- అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా
- తొలిసారిగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల



అమరావతి,ఫిబ్రవరి28( వెలుతురు): రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి గా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత 10 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

## సొరంగ ప్రమాదంలో 8మంది సజీవసమాధి

ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరింత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయినట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం గాలిస్తున్నారు . ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## సంక్షేమం-అభివృద్ధి మా ప్రభుత్వం లక్ష్యం

మార్చి 2న జరిగే వనపర్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన ప్రణాళికలు రచిస్తుందన్నారు,రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకం కానుందని భట్టి విక్రమార్క తెలిపారు, ఈ సమావేశంలో రాష్ట్ర వ్యయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు,

## కుల గణన సర్వే ముగింపు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28:**

కుల గణన సర్వే నేటితో ముగింపు ఇంకా సర్వే లో పాల్గొనని వారు, ఎన్యుమారెటర్లకు వివరాలు ఇవ్వని వారు వెంటనే సర్వే లో పాల్గొనాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు,కుల గణన లో పాల్గొనని వారికి ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వరకు అవకాశం ఇవ్వడంతో సర్వే గడువు నేటితో గడువు ముగుస్తుందన్నారు, సర్వే లో పాల్గొనని వారు నేడు చివరి రోజు ( ఫిబ్రవరి 28)కావడంతో కుల గణన సర్వే లో పాల్గొని సమాచారం ఇవ్వండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు,తెలంగాణ జనాభా లెక్కల్లో మీ భాగస్వామ్యం ఉండాలంటే కుల గణన సర్వే లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు, కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు,తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేస్తున్నారని చెప్పారు,ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ లలో వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు https://seeepcsurvey.cgg.gov.in ద్వారా తమ సమాచారాన్ని ఇవ్వవచ్చు అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు, అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి. ఎక్కడెక్కడ ఇంకా కుల సర్వే లో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, బీసీ సంఘాల నేతలు, మేధావులు ఫ్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలి.వారు ఈరోజు కుల సర్వే లో పాల్గొనేలా చేయాల్సిన బాధ్యత మీదే అని మంత్రి తెలిపారు,సర్వే లో పాల్గొనని వారిని భాగస్వామ్యం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు,

## కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువేద

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**

పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లధానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్టాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్ధాంతంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

# రక్షణ రంగంలో దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి..)

రెడ్డి కీలక అంశాలను ప్రస్తావించారు. "తెలంగాణ రాష్ట్రం.ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిథాని, హెచ్ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ కోరాం. "హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. హైదరాబాద్- బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తాం. దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది. ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, బీడీఎల్, డి ఆర్ డీ ఓ, హెచ్ ఏ ఎల్, మిథానీ తదితర సంస్థల ప్రతినిధులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు,

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు


అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్దిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదని... జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బ్జడెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. ఈ బ్జడెట్‌లో విజన్ లేదని.. విజ్డం లేదని.. కేవలం ఇంద్రజాలమే అని అన్నారు. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకు దేవాలయ నిధులా

- **హిమాచల్ సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28( వెలుతురు):**

నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ ఆరోపణలు గుప్పిస్తోంది. రాష్ట్ర సంక్షేమ పథకాల కోసం ఆలయ ట్రస్టుల నుంచి నిధులు కోరుతోందని ఆరోపించింది. అయితే, దీనిపై ముఖ్యమంత్రి సుఖ్‌వీందర్ సింగ్ సుఖు మాట్లాడుతూ, ఈ విరాళం స్వచ్ఛందంగా అందించబడిందని, ఇది సుఖ్ ఆశ్రయ్ పథకం కింద అనాథలకు భవన నిర్మాణ సౌకర్యాల కోసం అని చెప్పారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వంపై తాజా విమర్శలు వచ్చాయి. బీజేపీ నేత, ప్రతిపక్ష నాయకుడు జైరామ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆలయ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ, నిధులను పంపాలని కోరుతోందని ఆరోపించారు. 'ఒక వైపు కాంగ్రెస్ ప్రభుత్వం సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తోంది, హిందూ వ్యతిరేక కామెంట్స్ చేస్తోంది. మరోవైపు దేవాలయాల నుంచి డబ్బు తీసుకుని ప్రభుత్వ పథకాలకు నడపాలని అనుకుంటోంది. దేవాలయాలు, ట్రస్టులతో సంబంధం ఉన్న వ్యక్తులతో పాటు ప్రజలు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాలి' అని మాజీ సీఎం ఠాకూర్ అన్నారు. గత నెలలో, రాష్ట్ర



సాంస్కృతిక శాఖ రాసిన లేఖలో, ముఖ్యమంత్రి సుఖ్ ఆశ్రయ్ యోజన మరియు ముఖ్యమంత్రి సుఖ్ శిక్షా యోజనకు ఆలయ ట్రస్టులు నిధులు సమకూర్చడానికి మార్గదర్శకాలను వెల్లడించింది. గతేడాది ఆగస్టులో సుఖు ప్రభుత్వం, ఆయన మంత్రి వర్గం జీతభత్యాలను చెల్లించడాన్ని 2 నెలలు వాయిదా వేస్తామని చెప్పింది. దీంతో రాష్ట్రంలోని ఆర్థిక సంక్షోభం స్పష్టంగా కనిపించింది. ఆగస్టు 2023 నుంచి ఆ రాష్టాన్ని కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. 2024 ఆగస్టులో కులు, సిమ్లాలో 'క్లౌడ్ బరస్ట్' జరిగింది. ఆకస్మిక వరదలతో 30 మందికి పైగా మరణించారు. ఇతర జిల్లాలతో కలిపి మొత్తం 100 మందికి పైగా మరణించారు. మొత్తం నష్టం రూ. 842 కోట్లు. 2023లో రూ. 10,000 కోట్ల నష్టం వాటిల్లింది.

## కలర్ ఎక్కువ ..కంటెంట్ తక్కువ

- **బడ్జెట్ తీరుపై మాజీమంత్రి బుగ్గన విమర్శలు**

**అమరావతి,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఏపీ బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ.. కంటెంట్ తక్కువ అని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సెటైర్లు వేశారు. అప్పుల లెక్కలపై మీరు కరెక్టా.. కాగ్ కరెక్టా? కూటమి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుగ్గన మీడియాతో మాట్లాడారు. అప్పుల లెక్కలపై కూటమి సర్కార్ చేస్తున్న సర్కస్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. కూటమి సర్కార్ బ్జడెట్‌ను మసిపూసి మారేడుకాయ చేసింది. బ్జడెట్‌లో అప్పుల లెక్కలు మాయం చేశారు. 9నెలల్లోనే రికార్డ్ స్థాయిలో లక్షా 30వేల కోట్లకుపైగా అప్పులు ఉన్నాయని ఆరోపించారు. చంద్రబాబు ఎప్పుడు పీఠం ఎక్కినా రెవెన్యూ లోటు ఉంటుంది. సూపర్ సిక్స్‌లో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు. సంపద ఎక్కడ సృష్టించారో నిజాయితీగా చెప్పగలరా? సంపద సృష్టి అంటే ఇదేనా. స్థూల ఉత్పత్తిపై కూటమి సర్కార్ పచ్చి అబద్దాలు చెప్పింది. గత బడ్జెట్లో కేటాయించిన నిధులకే దిక్కులేదు. గతేడాది అన్నదాత సుఖీభవకు రూ.4,500కోట్లు కేటాయించారు.గతేడాది అన్నదాత సుఖీభవ ఎవరికైనా వచ్చిందా? రెండేళ్లు అన్నదాత సుఖీభవకు రూ.21వేల కోట్లు అవసరం. అన్నదాత సుఖీభవకు కేటాయించింది రూ.6300కోట్లే. హామీల అమలుకు టైమ్ టేబులంటూ ఏమీలేదని మండిపడ్డారు.

## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేలా బడ్జెట్

- అన్ని రంగాలకు సమతూకంలో కేటాయింపులు
- ప్రణాళికా బద్ధంగా రూపొందించన పద్దులు
- చంద్రబాబు అనుభవంతో వేగంగా అభివృద్ధి



**అమరావతి,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేందుకు బడ్జెట్ ఎంతగానో తోడ్పడుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్ ఉంది.. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమ శిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది అని పేర్కొన్నారు. ఇక, మూలధన వ్యయాన్ని 40,636 కోట్ల రూపాయలకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 3,22,359 కోట్ల రూపాయలతో ప్రణాళికాబద్ధంగా రూపొందిన బ్జడెట్ ఇది.. సూపర్ సిక్స్ పథకాల అమలుకు బ్జడెట్ లో కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ఈ బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతిలో స్వయంగా స్పందించారు. ఈ బ్జడెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బ్జడెట్ ఉందని ఆయన అభివర్ణించారు. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బ్జడెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బ్జడెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలిపారు. ఇక ఈ బ్జడెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు చెప్పారు.




# నా జీవితాన్ని నృత్య రూపంలో విద్యార్థులు అద్భుతంగా అందించారు

- మంత్రి సీతక్క



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28:**
"నా జీవితాన్ని స్కిట్ రూపంలో విద్యార్థులు అందంగా నృత్య రూపంలో ప్రదర్శించిన విద్యార్థులకు హృదయపూర్వక మంత్రి సీతక్క ధన్యవాదాలుతెలిపారు . ఈ ఉపాధ్యాయుల ప్రవర్తన విద్యార్థుల మీద ఎంతో ప్రభావం చూపుతుంది. ఇది కేవలం ఒక కర్తవ్యమే కాదు, గొప్ప బాధ్యత కూడా!" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఘన స్వాగతం

- ఆమెను కలిసిన మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ గా మొదటి సారి శుక్ర వారం హైదరాబాద్ వచ్చిన మీనాక్షి నటరాజన్ ని దిల్ కుష గెస్ట్ హౌజ్ లో మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ తదితరులు కలిశారు,

# వరంగల్ వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరింది

- మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- మా సీఎం రేవంతన్న కష్టం...
- వరంగల్ జిల్లా ప్రజల అదృష్టం ఇది.
- మంత్రి కొండా సురేఖ వెల్లడి.



**వెలుతురు హైదరాబాదు, ఫిబ్రవరి 28 2025:**
వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరిందని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ఇది తమ సీఎం రేవంతన్న, ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లా ప్రజల అదృష్టమని ఆమె వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇది అని పేర్కొన్నారు. ఓరుగల్లు వాసులు ఎళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. మమునూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ అంశంపై తీవ్రంగా చేసినట్టు చెప్పారు. మామునూరు విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. ఈక్రమంలోనే.. మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో తమ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున సహకారం అందించాలని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. జిల్లా మంత్రిగా తాను జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి.. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసినట్టు చెప్పారు. ఆ సందర్భంలో... గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హోదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో సంప్రదింపులు జరిపినట్టు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ జిల్లా మొత్తం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అన్యాయాన్నీ ఎదిరించేది "వెలుతురు" తెలుగు దినపత్రిక: బోసుపల్లి ప్ర తాప్

## వెలుతురు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**వెలుతురు, తుర్కయాంజల్, ఫిబ్రవరి 28:**
సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే పత్రిక వెలుతురు జాతీయ తెలుగు దినపత్రిక అని బోసుపల్లి ప్రతాప్ అన్నారు, ఆయన తుర్కయంజాల్ లో శుక్రవారం నాడు వెలుతురు క్యాలెండర్ ను ఆవిష్కరించిన బోసుపల్లి ప్రతాప్, తూళ్ళ నర్సింహా గౌడ్ బచ్చగాళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తూళ్ల వసంత నరసింహ గౌడ్, బక్క యాదయ్య గౌడ్ వెలుతురు ఎడిటర్, పల్స శ్రవణ్ కుమార్ గౌడ్, కే. చంద్రశేఖర్, మైలారం బాబు, మారగోని విశాల్ గౌడ్, నాయని చందు, కంచనని దాస్, దాసు గారి వెంకటేష్ గౌడ్, దేశ గౌని సురేందర్ గౌడ్, కోరే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కట్టుబడి ఇందిరమ్మ సర్కారు

## ఇంటర్నేషనల్ ఉమెన్ సమ్మిట్ లో మంత్రి కొండా సురేఖ

**వెలుతురు హైదరాబాద్, ఫిబ్రవరి 28, 2025:**



తెలంగాణలో అధికారంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని... ఉమెన్ ఎంపవర్‌మెంటుకి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. శుక్రవారం హైదరాబాదులో ఉమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఆంట్రప్రెన్యూర్ అండ్ బీ2బీ ఎక్స్‌పో - 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మట్లాడుతూ చారిత్రక నాయకురాలు రాణి రుద్రమ దేవి నుంచి మొదలుకొని నేటి వ్యాపారవేత్తల వరకు మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారని పేర్కొన్నారు. వారి సాధికారత సామాజిక పురోగతి మాత్రమే కాదన్నారు.



ఆర్థిక వృద్ధికి కీలకమని వివరించారు. మహిళా సాధికారత కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యను ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో లక్ష మంది మహిళా కోటీశ్వరులను తయారు చేయడానికి ప్రభుత్వ చేయూతనిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి అందజేస్తున్నట్టు వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రం ఆధ్వర్యంలో మహిళా ఆంట్రప్రెన్యూర్‌ల కోసం తొలి ఇన్‌క్యూబేటర్ విహబ్ ను ఏర్పాటు చేశామన్నారు. టీ-ఐడీఈఏ, మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్టు తెలిపారు. పాడి, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాలకు మద్దతిస్తున్నట్టు చెప్పారు. ఐటీ, సౌరశక్తి, లాజిస్టిక్స్ వంటి రంగాలలో మహిళలను ప్రోత్సహించడం చేస్తున్నట్టు వివరించారు. "దేశ వ్యాప్తంగా మహిళా ఆంట్రప్రెన్యూర్‌లకు సీఓడబ్ల్యూఈ (COWE) మార్గ దర్శకత్వం, ఇంకా మద్దతు అందిస్తుండడం అభినంద నీయం. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్రను బలపరిచేందుకు, ఇంకా వారు రాష్ట్ర ఆర్థిక పురోగతికి నాయకత్వం వహించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది" అని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# భాజాపా పాలనలో అణచివేత విధానాలు

- పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**
సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు. పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

- పనిచచేయని వారి పదవులు ఊడబెరుకుతాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష
- కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పడూ ఉంటుంది
- పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం రేవంత్







**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**
పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.



## సంపాదకీయం..

# ఎంతకాలమిా అప్పుల బాగోతం !

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. ప్రతిదానికి కేంద్రం సాయం చేయాలని దేబురిస్తున్నాయి. అదేపనిగా అప్పులు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో అప్పులు చేసి వడ్డీలు కడుతున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గత కెసిఆర్, జగన్ ఏలుబడిలో చేసిన లక్షల కోట్లు అభివృద్ధి పేరుతో దుబారా చేశారు. ఇప్పుడు వాటికి వడ్డీలకే వేలకోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇదంతా దుబారా కాక మరోటి కాదు. పథకాలపై సమీక్షించ కుండా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీపడి ఉచిత పథకాలు అమలు చేస్తున్నాయి. పెన్షన్లు కూడా భారంగా మారాయి. కిలో రూపాయి బియ్యం పథకం కూడా భారంగా మారింది. వీటిపై సమీక్షించి, ధరలు పెంచాలన్న ఆలోచన చేయడం లేదు. ఇవన్నీ సమీక్షిస్తూ నెలకు కనీసం ఐదారువేల కోట్ల రూపాయలు మిగులుతాయి. తెలంగాణనే తీసుకుంటే వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. అలాగే జగన్ చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం కూడా కోలుకోలేకుండా పోయింది. అప్పులు చెల్లించేం దుకు మరిన్ని అప్పులు చేసే బదులు ఖర్చులు తగ్గించుకోవచ్చు. దుబారాను అరికట్ట వచ్చు. కానీ ప్రభుత్వాలు అలా చేయడం లేదు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్ని ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ప్రతిపనికీ కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించకపోవడం వల్ల ఇలా దివాళా తీయాల్సి వస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్ఛీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం చేస్తున్న ఆర్థిక దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. అవినీతి నేతలకు త్వరగా శిక్షలు పడాలి. అప్పుడే దేశంలో జవాబుదారీతనం వస్తుంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో వేయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని మేధావులు కోరుకుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి.తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. నిరంతరంగా ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా తోణ శిక్షలు పడేలా చేయాలి. రాజకీయ అవినీతకి లోక్‌పాల్ లాంటి సంస్థలు రావాలి. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. రాష్ట్రాలు ఆర్థిక జవాబుదారీతనంతోముందుకు సాగేలా చూడాలి. ఇష్టం వచ్చినట్లు అప్పులు చేసి, అభివృద్ధి కోసమే అంటే బోనెక్కించాల్సి రావాలి.

## పులియబెట్టిన అన్నం ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను కలిగి ఉంది



**ఇక్కడ కొన్ని ప్రయోజనాలు:**

1. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: పులియబెట్టిన అన్నం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
2. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పులియబెట్టిన అన్నం రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు వ్యాధులను నివారిస్తుంది.
3. పోషకాలు పెరుగుతాయి: పులియబెట్టిన అన్నం పోషకాల సమృద్ధిగా ఉంటుంది, ఇందులో విటమిన్లు, ఖనిజాలు మరియు పీచు పదార్థాలు ఉంటాయి.
4. బరువు తగ్గుతుంది: పులియబెట్టిన అన్నం బరువు తగ్గడానికి సహాయపడుతుంది, ఎందుకంటే ఇందులో తక్కువ క్యాలరీలు మరియు ఎక్కువ పీచు పదార్థాలు ఉంటాయి.
5. చర్మ ఆరోగ్యం

**పులియబెట్టిన అన్నం యొక్క ప్రయోజనాలు:**

1. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.
2. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
3. పోషకాలు పెరుగుతాయి.
4. బరువు తగ్గుతుంది.
5. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.
6. కేశాల ఆరోగ్యం మెరుగుపడుతుంది.
7. ఆంత్రాల ఆరోగ్యం మెరుగుపడుతుంది.
8. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది.
9. మధుమేహం నియంత్రణలో ఉంటుంది.
10. ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తుంది.

పులియబెట్టిన అన్నం యొక్క ప్రయోజనాలు అనేకం. కానీ దీనిని తయారుచేసే పద్ధతి మరియు పదార్థాలు ముఖ్యమైనవి.

# బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎంపిక కసరత్తు

- **రేసులో ముందున్న శివరాజ్ సింగ్ చౌహాన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28( వెలుతురు):**



భారతీయ జనతా పార్టీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నాడన్న వార్తల నేపథ్యంలో..తదుపరి అధ్యక్షపీఠం ఎవరిని వరిస్తుందో అన్న చర్చ సాగుతోంది. పార్టీకి విధేయకంగా ఉండడంతో పాటు సంఘ్, పరిషత్ అనుభవం ఉంటే అదనపు ఆకర్శణ కాగలదు. మరోవైపు పార్టీని నడిపించే సత్తా కూడా ముఖ్యం. వివిధ రాష్ట్రాలతో పరిచయం, అందరినీ కలుపుకుపోవడం వంటివికూడా మరీ ముఖ్యం. దీనికితోడు ఛరిష్మా కూడా అసవరం ఉంటుంది. ప్రస్తుతం పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతుండగా త్వరలోనే జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మార్చి 15లోగా దీనిపై పార్టీ నూతన అధినేత పేరును ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో నడ్డా వారసుడెవరు అనేది ఆసక్తికరంగా మారింది. భాజపా రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి. ఇప్పటివరకు 12 రాష్ట్రాల్లో ఆ పక్రియ పూర్తయ్యింది. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం కనీసం మరో ఆరు రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంటుంది. దీంతో భాజపా తమ కార్యాచరణను ముమ్మరం చేసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలు చేపట్టింది. మరోవైపు.. జాతీయఅధ్యక్షుడి పదవికి ప్రతిపాదిత పేర్లను సూచించాలని రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లను అధిష్ఠానం కోరింది. 2019లో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. నడ్డా నాయకత్వంలో వివిధ రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ భాజపా సత్తా చాటింది. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన కాషాయ పార్టీ.. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొని ఆరోగ్యశాఖ బాధ్యతలు అప్పగించింది. ఈక్రమంలోనే పార్టీ అధ్యక్ష బాధ్యతలను మరో నాయకుడికి అప్పగించేందుకు సిద్ధమైంది. అయితే, ఈ పదవికి ఎవరిని తీసుకోనున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, మహారాష్ట్ర భాజపా అగ్రనేత వినోద్ తావడే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే బిజెపిలో పేర్లు ప్రచారంలో ఉన్నా...అప్పటికప్పుడు మళ్లీ కొత్త పేర్లు వస్తుంటాయి. అయితే శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు ప్రముఖంగా వినపడుతోంది.

# ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్న మోడీ

- **బిజెపికి ఇక నూకలు చెల్లినట్లే**
- **కాంగ్రెస్ నేత మల్లు రవి**


**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**



కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా మిషన్ మొదలయ్యిందని...ఇక బిజెపి ఆటలు సాగవని కాంగ్రెస్ సీనియన్ నేత మల్లు రవి అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మోడీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఎంతో దూరం లేదన్నారు. బిజెపి దేశానికే కాదు... రాష్ట్రాలకు కూడా ఏమిా చేయలేదని ప్రజలు కూడా గుర్తించారని అన్నారు. అలాంటి బిజెపిని ఎంత త్వరగా సాగనంపితే అంతమంచిదని అన్నారు. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న మోడీకి ..అలా చేస్తే గుణపాఠం తప్పదన్నారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం గతంలో ఎప్పుడూ ఇంతగా జరగలేదన్నారు. తమ స్వార్థం కోసం బిజెపి ఎంతటి చర్యలకైనా దిగుతోందన్నారు. విపక్షాలు లక్ష్యంగా చేస్తున్న ఈ చర్యలను ప్రజలు గమనించారని అన్నారు. ప్రజలు అంత అమాయకులు కాదుకదా అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీలను బాగు చేయడం మినహా ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పథకం ఏదో చెప్పాలని బీజేపీకి సవాల్ విసిరారు. ఆదానీ, అంబానీలకు దోచిపెడుతున్న తీరు వల్ల దేశ అర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. ఢిల్లీలోని బీజేపీ సర్కారును గద్దె దింపే కార్యక్రమం మొదలైందని మల్లురవి వ్యాఖ్యానించారు. ఇండియా కూటమికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించిందని, విపక్షహోదాను పొందిందని అన్నారు. అన్ని పార్టీలు కలసి ముందుకు వస్తున్నాయని, విభేదాల సృష్టించి పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. బిజెపి పునాదులు కదులుతున్నాయని అన్నారు.అభివృద్ధికి సహకారం అందించవలసిందిగా కేంద్రంలోని బీజేపీని రాష్ట్రాలు అభ్యర్థిస్తున్నా పట్టింపు లేదు. జిఎస్టీ భారాలను పట్టించుకోవడం లేదు. అలాగే బిజెపికి రాష్ట్రాలను అభివృద్ధి చేయాలన్న కాంక్ష లేదన్నారు. ఈ నేపథ్యంలో తాము మొదలెట్టిన ప్రత్యామ్నాయ ప్రయత్నం విజయవంతం అవుతుందన్నారు. రాహుల్ నాయకత్వంలో ప్రత్యామ్నాయ వేదిక అయిన ఇండియా కూటమి మున్ముందు మరింత విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా గొంతు కలుపుతున్న అన్ని రాష్ట్రాలు కూడా ఇప్పుడు ఏకం కాలవాల్సి ఉందని అన్నారు. నరేంద్ర మోదీ వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించడానికి అందరూ అర్హులేనని ఇతరులకు అభ్యంతరాలు లేవని అన్నారు. అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాలన్నది తమ ఆకాంక్ష అని తెలిపారు.అది కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని అన్నారు.

## (ఆధ్యాత్మికం ) బ్రాహ్మీ ముహూర్తం శుభదాయకం!

**తిరుమల,ఫిబ్రవరి28( వెలుతురు):**



బ్రహ్మ ముహూర్తం లేదా బ్రాహ్మీ ముహూర్తం అన్నది మన సంస్కృతిలో బాగా ప్రాచర్యం కలిగిన అంశం. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కశ్యప బ్రహ్మ, వినతల తనయుడు అనూరుడు. సూర్యుని సారథిగా తన పుత్రున్ని చూడాలన్న కోరికతో వినత తన అండం ముందుగా పగులగొట్టి సగం శరీరం ఉన్న అనూరుడిని బయటకు తెచ్చింది. బ్రహ్మ దేవుడు అనూరుడిని ,సూర్యునికి సారథిగా నియమించి , నీవు భూలోకంలో మొదటగా కనిపించిన కాలాన్నే బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో గ్రహాలు,నక్షత్రాలు ఎటువంటి చెడు చేయలేవని వరమిచ్చాడు. ఒక పనిని ప్రారంభించడానికి ఒక సమయాన్ని అనుకొంటూ ఉంటాం. అలా నిర్ణయించుకున్న సమయాన్ని ముహూర్తం అంటారు. ఏదైనా ఒక పని చేయాలనుకోన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఒక మంచి సమయాన్ని చూసుకొని దానిని మంచి ముహూర్తంగా నిర్ణఇస్తారు. తెల్లవారుజామును సూర్యోదయానికి ముందు ఉన్న కాలం మంచి ముహూర్తం అంటారు. తెల్లవారుజామును రెండు భాగాలుగా విభజించారు. తెల్లవారుజామున రెండు ఘడియల ముందు కాలాన్ని 48 నిమిషముల ముందు కాలాన్ని ఆసురీ ముహూర్తం అని ఆసురీ ముహూర్తానికి ముందు 48 నిమిషముల ముందు కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ప్రతి దినం బ్రహ్మ ముహూర్తమున ప్రారంభించిన పనులు నిర్విఘ్నంగా, ఎటువంటి ఆటంకము లేకుండా జరుగుతాయంటారు. ఎక్కువమంది నూతన గృహప్రవేశంనకు ఈ సమయాన్ని ఎన్నుకుంటారు. ఈ సమయంలో పనులో చేస్తే మన మేధస్సుకు, భగవంతుని ఆశీస్సులు తోడవుతాయని అంటారు. ఆ సమయం ప్రశాంతంగా ఉంటుంది. సత్వగుణ ఆవిర్భావానికి అనుకూలంగా ఉంటుంది. రోజూ ఆ సమయంలో నిద్ర లేవడం ఉత్తమం. ధ్యానానికి, చదువుకోవడానికి ఆ రోజు చేయవలసిన సత్కార్యాలను నిర్ణయించుకోవడానికి అది ఉత్తమ కాలం. బ్రహ్మ ముహూర్తంలో ప్రారంబించాబోయే పనికి తిథి, వార, నక్షత్ర, దుర్ముహూర్త ములను చూసుకోవలసిన పని లేదు. మంచి పని చేయాల్సివచ్చినా , లేదా కొత్త గా ఏదైనా కొనిగోలు చేసి ఉపయోగించాల్సి వచ్చినా , ఆటంకాలు కలుగుతాయేమో అన్న సందేహం లేకుండా ప్రారంభించవచ్చు.

## బీసీ బిడ్డ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రిమండలిలో స్థానం కల్పించాలి.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల్లో అత్యధిక జనాభా కలిగిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారికి మంత్రి మండలిలో స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ నూతన కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాజుల మట్లాడుతూ సామాజిక న్యాయం సమాన వాటా దక్కాలంటే బీసీలకు మంత్రి మండలిలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని పదేపదే సామాజిక న్యాయం అనే పదాన్ని ఉచ్చరించే కాంగ్రెస్ పార్టీ బీసీలకు సామాజిక న్యాయం అందేలా వారి జనాభా దామాషా ప్రకారం వారికి పదవుల ఇవ్వాలని కోరారు .కులగణన చేయడం కాదు., కులాల వారిగా న్యాయం చేయాలని చిన్న చిన్న పదవులు కాకుండా నిర్ణయాత్మకమైనటువంటి పదవులు ఇచ్చినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.

## ఇబ్బంది కాకుండా నీళ్లు సప్లై ఉండాలి

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:** శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 2 లో ఉన్న ఫరీద్ బస్తి పైప్ లైన్ బస్తి మరియు ఇతర బస్తిలలో మైనారిటీ సోదరులు ఎక్కువగా ఉండటం వల్ల వచ్చేది రంజాన్ నెల కాబట్టి అక్కడ త్రాగునీరు సమస్య ఉండడంతో ఆ విషయాన్ని వారు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది దీనికి వెంటనే స్పందించి వారు అక్కడికి వెళ్లి లైన్ మాన్ భాస్కర్ ని పిలుచుకొని మరియు మేనేజర్ డీజీఎం తో మాట్లాడి వచ్చేది రంజాన్ మాసం కాబట్టి వీళ్లకు ఎటువంటి ఇబ్బంది కాకుండా నీళ్లు సప్లై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందీప్ శేఖర్ జగదీష్, హితేష్ మరియు బస్తి వాసులు నిరంజన్, గోవింద్, వసీం పాల్గొన్నారు.

## నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి ని కలిసిన బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:** నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇంచార్జ్ గోదా రవీందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి,పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేవిధంగా కృషి చేయాలని కోరారు. అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రక్రియలో ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరారు.

## అధికారుల పట్ల ఎమ్మెల్యే వైఖరి మారాలి


- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 28 వెలుతురు:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలు అవాస్తవమని, అంత దౌర్భాగ్య పరిస్థితి పట్ట లేదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రజలను చూడగానే ఒక రకమైన అసహనానికి గురవుతున్నాడని, తన కోపాన్ని అమాయకులైన అధికారులపై అక్కసును వెళ్ళగక్కుతున్నాడని తీవ్రంగా విమర్శించాడు. అధికారులపై ఎమ్మెల్యే ధోరణి ఇలాగే ఉంటే అధికారులు ఎమ్మెల్యేపై తిరగబడడం ఖాయమన్నారు. పొద్దున నుండి రాత్రి వరకు, పండగ, పబ్బాలు అనకుండా, ఎప్పుడూ పిలిస్తే అప్పుడు వస్తున్నందుకు అధికారులు ఎమ్మెల్యేకు చులకన అయ్యారని అన్నారు. ఎలా పడితే అలా తిడితే అధికారుల మనోభావాలు దెబ్బతింటాయని యుగంధర్ రెడ్డి అన్నారు.

## గాంధేయ సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి ఫిబ్రవరి 28 వెలుతురు:** నిజమైన గాంధేయ వాదానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్చార్జ్‌గా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి సత్యం శ్రీరంగం స్వాగతం పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాల తోపాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీనాక్షి నటరాజన్ సీనియర్ నాయకురాలని, పార్టీలో అనేక హోదాలలో పనిచేశారని, వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని అన్నారు.

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం

### త్వరలో జిల్లా మహాసభలు.



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 28:** రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రుర్ లోని శ్రీరస్థు బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించిన భవాని పోలీ క్లినిక్ సీజ్

**మేడ్చల్ -మల్కాజ్గిరి వెలుతురు ఫిబ్రవరి 28:** క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం (CEA) ఉల్లంఘనలపై చర్యల్లో భాగంగా, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి మరియు డా. వినోద్, జిల్లా ప్రోగ్రాం అధికారి (క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం), రిసాలా బజార్, బొల్లారం వద్ద ఉన్న భవాని పోలీ క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈ క్లినిక్ అనేక సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ, నమోదును చేయించుకోక పోవడంతో, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందించడం గుర్తించబడింది. అధికారిక తనిఖీ సందర్భంగా, నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, శక్తివంతమైన యాంటీబయాటిక్స్ రాయడం, IV ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్యచర్యలు చేపడుతున్నట్టు బయటపడింది, ఇది ఆయన విద్యార్హతలకు, చట్టబద్ధమైన పరిధిలో




లేదు. భవాని క్లినిక్ అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులచే నడపబడుతుందనే ఫిర్యాదు ఆధారంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, క్లినిక్ CEA చట్టాన్ని ఉల్లంఘిస్తూ,



అక్రమంగా ఆలోపథిక్ మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్లు తేలింది. చట్టపరమైన పరిణామాలను బహిరంగంగానే అవగాహన ఉన్నప్పటికీ, నిర్వాహకులు ఇంకా అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధృవీకరించడంతో, భవాని క్లినిక్‌ను అధికారికంగా "సీజ్" చేశారు డా. సీ. ఉమా గౌరి

# అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**వెలుతురు , హయత్ నగర్, ఫిబ్రవరి 28 :** హయత్ నగర్ డివిజన్ పరిధిలో గల శారదా నగర్ లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తాచెదారానికి శుక్ర వారం నిప్పంటించడం మూలంగా పక్కనే ఉన్న ఎండిపోయిన చెట్లు ఎండిన గడ్డికి నిప్పంటుకోవటంతో అది కాస్త పెద్దగా మారి మంటలు ఎగసిపడుతున్నాయని స్థానికులు తెలిపారు, ఈ సమాచారం తెలిసిన స్థానిక అగ్నిమాపక సిబ్బందీ సం ఘటన స్థలాన్నికి చేరుకున్ని మంటలను అదుపులోకి తెచ్చారు , అలాగే ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లు ఈ సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని





పరిశీలించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ లు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాన్ని నిప్పంటించటం లాంటివి చేయకూడదని, వేసివి కాలం లో చెట్లని ఎండిపోయి కొంచం నిప్పు అంటిన అది పెద్దగా మారే ప్రమాదం ఏర్పడుతుందని, కావున ప్రజలు వేసవి కాలం లో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అగ్ని ప్రమాదం పట్ల వెంటనే స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని అధికారులు అప్రమత్తం చేశారు, దీంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు, అయితే సకాలంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు, శారదా నగర్ కాలనీలోని మోహినీ ఎంక్లేవ్‌లో గడ్డి పొలాలకు గుర్తు తెలియని వ్యక్తి నిప్పు పెట్టడం వల్ల రోడ్డు నంబర్లు 30, 34, 36 లో ఉన్న ఇళ్లకు పొగ వ్యాపించింది. హయత్ నగర్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసింది, స్థానికులు కూడా నీళ్లు పోసి సహాయం చేశారు. శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ,హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి ఈ సంఘటన గురించి తెలుసుకొని, సంఘటనా స్థలానికి వెళ్లారు. విద్యుత్ కనెక్షన్లు రోడ్ల మీదుగా వేలాడడం వల్ల ఫైర్ ఇంజన్ రాకకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది ఈ సమస్యను పరిష్కరించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని సుధీర్ రెడ్డి గారు అధికారులను కోరారు. కాలనీ విస్తరిస్తున్నందున, గడ్డి పొలాల యాజమాన్యం ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆటో డ్రైవర్ కొండ నాగన్నకు అంబటి మహేందర్ రెడ్డి, చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

- వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేత
- పేదలకు అపన్నహస్తం అందించే నాయకుడు చిలువేరు సమ్మన్నలికాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్

**కేసముద్రం వెలుతురు ఫిబ్రవరి 28:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండ నాగన్న ఇటీవల రెండు కిడ్నీలు దెబ్బతిని కంటి చూపు మందగించడం తో ఆరు నెలల నుండి పూర్తిగా నారోగ్యానికి గురై రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయించుకుంటున్న విషయం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ వారికి తెలియజేయగా వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి నాగన్నను పరామర్శించారు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు చెలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని శరవాణిలో వైద్యులతో మాట్లాడి వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని విధాల మా సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించి ఒకవేళ అవసరమైతే స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, అతని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు అందిస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్,నర్రా అశోక్ వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య, ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు,మాలి మురళి,కొండ శీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు...



## ట్రినిటీ స్కూల్లో సైన్స్ దినోత్సవం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, ఫిబ్రవరి 28 :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ పాఠశాలలో ఈరోజు శుక్రవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సివి రామన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి సైన్స్ దినోత్సవం ఘనంగా జరిపారు ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మాట్లాడుతూ సివి రామన్ భారతదేశంలో సైన్స్ విభాగంలో మొట్టమొదట నోబెల్ బహుమతి అందుకున్న వ్యక్తి సివి రామన్ అలాగే భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి అతని పేరు మీద ఫిబ్రవరి 28 రోజున సైన్స్ దినోత్సవం ప్రకటించింది అన్నారు, అలాగే స్కూల్లో విద్యార్థులు సైన్స్ విభాగంలో వివిధ ప్రయోగాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పల్లివాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28**



మండలం, గ్రామం పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమతమ సృజనాత్మకత తో వివిధ సైన్స్ గూడ్స్ తయారు చేసి ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి వారిని అభినందించారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ ఘూసీరాం, పాల్వంచ హరికిషన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్చొన్నారు.

# వార్డు వార్డు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, ఫిబ్రవరి 28 :**
జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు చౌటుప్పల్ మున్సిపాలిటీని 16, 20 గల వార్డులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగముగా ఇంటింటికి తిరుగుతూ అమ్మ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ని అని ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు సరిపోను నీళ్లు వస్తున్నాయా రోజు అని అడుగుతూ, వాటర్ మెన్ శంకర్ ను పిలిచి రోజుకి ఇంటింటికి ఎన్ని నీళ్లు ఇస్తున్నారని, మిషన్ భగీరథ నీళ్లు ఎన్ని ఇస్తున్నారని అడిగి తెలుసుకొని ప్రతిరోజు ఇంట్లో మనిషికి 130 లీటర్ల చొప్పున నీళ్లు ఇవ్వాలని వాటర్ మెన్ ను ఆదేశించారు. వాటర్ ట్యాంకులు పరిశీలించి నిర్మాణం ఎందుకు ఆలస్యం అవుతుందని ఈ.ఈ మిషన్ భగీరథ తో మాట్లాడి అట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు వేడి చేసి చల్లార్చి త్రాగాలని , ఆర్. ఓ నీరు తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయని సూచించడం జరిగింది.మిషన్ భగీరథ నీళ్లు ప్రజలకు ఇచ్చే ముందు మున్సిపాలిటీలోని ప్రజలకు ఆటోలో మైక్ ద్వారా టాం టాం చేసి తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ముద్దం కవిత ఇంటికి వెళ్లి నేను జిల్లా కలెక్టర్ ను వచ్చాను అని చెప్పి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి రేషన్ బియ్యం ఇస్తున్నారా , ఉచిత కరెంటు వర్తిస్తుందా లేదా, గ్యాస్ సబ్సిడీ వస్తుందా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ క్రమంలో ప్రజలు మేము పేద వారము మేము కూరగాయల వ్యాపారం రోడ్డు మీద చేసుకుంటానని చెప్పడం జరిగింది. మున్సిపాలిటీ సిబ్బంది రోడ్డు మీద కూరగాయలు అమ్ముకునేందుకు అభ్యంతరం చెప్తున్నారని కవితాబ్ కలెక్టర్ కు తెలుపగా వెంటనే కలెక్టర్ ముద్దం కవితకు ఏదైనా ఒక షాపు అమ్ముకోడానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముద్దం కవితకు ఒక కుమారుడు ఆరో తరగతి పూర్తి అయినది ఏడో తరగతి చదువుకొనుటకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించవలసిందిగా కోరడంతో కలెక్టర్ స్పందించి విద్య శాఖ అధికారిని పిలిచి శివ క్రాంతికి అనే విద్యార్థికి వచ్చే సంవత్సరం ఏడో తరగతి అడ్మిషన్ ఇప్పించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఓపెన్ ప్లాట్లలో చెత్తాచెదారం వేసిన వారికి వెంటనే నోటీసు ఇచ్చి జరిమానా విధించవలసిందింగా సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించినది. తదుపరి వెంకటేష్ అనే వ్యక్తి ఇంటికి వెళ్ళినప్పుడు నేను కలెక్టర్ ని మీ ఇంటికి వచ్చాను అని చెపుతూ నీళ్లు సమయానికి వస్తున్నాయా, రేషన్ కార్డు ఉందా, గ్యాస్ సబ్సిడీ వస్తుందా, కరెంట్ సబ్సిడీ వస్తుంద అని అడుగుతూ ఏం చేస్తారని మంచి చెడు తెలుసుకుంటూ, వెంకటేష్ బీఈడీ చేసి ఉన్నాను, మాథ్స్ సబ్జెక్ట్ చదివి ఉన్నాను, కావున ఏదైనా ఉద్యోగం ఇప్పించండి అని కలెక్టర్ కు తెలుపగా కలెక్టర్ మీరు బాగా చదివి టీచర్ ఉద్యోగం సంపాదించాలని సూచించారు.తదుపరి వెంకటేష్ అనే ఇంటిదగ్గర ఎలక్ట్రికల్ స్తంభాలకు స్ట్రీట్ లైట్స్ లేకపోవడం వల్ల వెంటనే కమిషనర్ తో ఫోన్ మాట్లాడి సాయంత్రం వరకు లైట్లున్ వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటికి తిరిగిన క్రమంలో పేరెంట్స్ తో కలెక్టర్ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనను చాలా చక్కగా నేర్పుతున్నారని , ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజు ఉంటుందని, కావున ప్రతి ఒక్కరుబ్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించవలసిందిగా తెలిపారు.అనంతరం తీగల మణమ్మకు పెన్షన్ రావడం లేదని తెలుపగా వెంటనే కమిషనర్ కు చెప్పి పెన్షన్ వచ్చే విధంగా చూడాలని తెలిపారు. వార్డులలో డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం జట్టింగ్ మిషన్ ను కొనుగోలుకు ప్రతిపాదనలు తయారు చేయవలసిందిగా చేయవలసిందిగా సంబంధిత అధికారిని ఆదేశించారు. వార్డు నెంబర్ 16 లో 10 ఇండ్లకు త్రాగునీరు రావడంలేదని ప్రజలు చెప్పగానే వెంటనే కమిషనర్ కు చెప్పి అక్కడికక్కడే వాటర్ ట్యాంకర్ తెప్పించి సమస్య పరిష్కారం చేసినందుకు స్థానిక ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు. వార్డులలో స్పెషల్ డ్రైవ్ చేసి డ్రైన్లు అన్ని క్లీన్ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే ఎక్కువ మందిని పెట్టి ఈరోజు సాయంత్రం వరకు పూర్తి శుభ్రం చేయాలన్నారు. వార్డులో ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలాన్ని కాపాడుకోవాలని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వార్డులో తిరిగినప్పుడు కరెంటు స్తంభాలు లేకపోవడం పరిశీలించి సంబంధిత ఏ. ఈ తో ఫోన్ మాట్లాడి వెంటనే స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. OHSR ట్యాంకులు ఎన్ని ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ ను అడిగి తెలుసుకొని వారు నాలుగు ఉన్నాయని తెలిపారు. ప్రజల అభ్యర్థన మేరకు ప్రతిరోజు వాటర్ ట్యాంకర్లను ఎక్కువ పెంచుతాము రోజు మార్చి రోజు తప్పకుండా వాటర్ ట్యాంకర్ ను వార్డులకు పంపిస్తామని ప్రజలకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. హ్యాండ్ బోర్స్ ఏమైనా పని చేయకుండా ఉంటే వెంటనే వాటిని మరమ్మతు చేయించాలని ఈఈ మిషన్ భగీరథ ను ఆదేశించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి అందరూ వచ్చారా లేదా అని తెలుసుకున్నారు. ప్రతిరోజు హాస్పిటల్లో నార్మల్ డెలివరీలు చేయాలనీ, నెలకు కనీసం 100 డెలివరీలు చేయాలని కలెక్టర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ కు తెలిపారు. ఇప్పటివరకు 20 డెలివరీలు చేయడం జరిగిందని గైనకాలజిస్ట్ చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్ లో ఒక్కరే మత్తు డాక్టర్ ఉండడం వల్ల డెలివరీ చేయడానికి ఇబ్బంది అవుతుందని సిబ్బంది చెప్పగానే వెంటనే DCHS తో ఫోన్లో మాట్లాడి కాంట్రాక్ట్ పద్ధతిలో వెంటనే మత్తు డాక్టర్ ను నియమించాల్సిందిగా సంబంధిత అధికారికి ఆదేశాలు జారీ చేసినారు. హాస్పిటల్ విజిట్ లో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ ఖాళీగా ఉన్నదని చెప్పగా ఒక నిరుపేదరాలు కలెక్టర్ ను అభ్యర్థించగా నేను కోవిడ్ టైంలో ల్యాబ్ టెక్నీషియన్ గా ఈ హాస్పిటల్ పని చేశాను నా భర్త కోవిడ్ టైంలో 104 లో సెక్యూరిటీగా పనిచేసి మరణించి నారు అని చెప్పడంతో వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి నిరుపేదరాలకు ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ వచ్చే విధంగా సూచనలు ఇవ్వాలని తెలిపారు. పారామెడికల్ సిబ్బంది రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలుసుకొని వారందరికీ కూడా వచ్చిన ప్రజలతో ప్రేమగా ఆప్యాయంగా వారిని రిసీవ్ చేసుకుని చూడవలసిన బాధ్యత మీపై ఉన్నదని పారామెడికల్ సిబ్బందికి సూచించారు.ఎవరి పట్ల అయిన దురుసుగా ప్రవర్తించినట్లయితే వారి తగిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. హాస్పటల్లో ఫిర్యాదుల బాక్స్ పెట్టవలసిందిగా మున్సిపల్ కమిషనర్ , తహసిల్దార్ లను ఆదేశించారు. అందుకు సంబంధించిన తాళం ఆర్డిఓ దగ్గర పెట్టి నెలకు ఒకసారి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులను ప చూడవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్పిటల్లో అన్ని టెస్టు లు చేయాలని ,ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రైవేట్ ల్యాబ్ కి పంపిస్తే అట్టి వారి పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి తహసిల్దార్ హరికృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.









# విజ్ఞానమే ప్రగతికి మూలం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, ఫిబ్రవరి 28 :**
చౌటుప్పల్ పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం రోజున సైన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ బి. నాగిరెడ్డి, శ్రీ చైతన్య పాఠశాలల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి. సతీష్ హాజరై మాట్లాడుతూ సైన్స్ కు సంబంధించి భవిష్యత్తులో స్పేస్ సెంటర్లో మానవ జీవనానికి అవకాశాలను వెతకడం, మానవ శరీర నిర్మాణం గురించి, పర్యావరణం గురించి, సాంఘిక శాస్త్రానికి సంబంధించి , ప్రాజెక్టుల నిర్మాణం, భూకంపాలు వాటి వెనకాల ఉన్న సూత్రాలు సంభవించే మార్పుల గురించి పిల్లల ఆలోచనలు చెప్పుకోదగ్గరిగా ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో, శోభ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ ఇంజనీర్ శివారెడ్డి సురేష్ గారు, ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి గారు, కోఆర్డినేటర్ రఘువంశీ ,ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేతా బాన్స్, ఏవో గోపి చంద్, డీన్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లోకదారత్ ను వినియోగించుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి కం మండల్ లిగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ శిరీష, పిలుపునిచ్చారు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28**
సత్వర న్యాయం రాజీమార్గమే రాజమార్గం అనే పిలుపుతో నిర్వహించే లోకదాలత్ ను,వినియోగించుకోవాలని మండల లిగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష, లు పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో క్రైమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో వారు మాట్లాడుతూ, నేరం చేసి సంవత్సరాల కొద్దీ కోర్టు ల చుట్టూ తిరగకుండా లోకాదాలతో సమస్యలను ఇరు పార్టీలు పరిష్కరించుకోవాలని వారు కోరారు. మార్చి 8 న జరిగే మెగా లోకాదాలతో ఎక్కువ కేసులను పరిష్కారం చేసే దిశగా పోలీసులు, ప్యానల్ లాయర్స్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థ లు, కేసుల రాజీ కోసం ప్రయత్నించి లోకాదళతు లో ఎక్కువ కేసులు పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై యుగంధర్, రామన్నపేట ఎస్సై మల్లయ్య, మోత్కూర్ ఎస్సై నాగరాజు, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట రెడ్డి , దంతూరి సత్తయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నోముల స్వామి, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పించాలి

- **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామన్నపేట నోముల చిరంజీవి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28**



రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకు మంత్రులుగా అవకాశం రేవంత్ రెడ్డి తక్షణమే కల్పించాలని 32 లక్షలు జనాభా ఉన్న మాదిగలకు రాష్ట్ర మంత్రివర్గంలో అదనంగా మరో ఇద్దరికి మంత్రులుగా అవకాశం కల్పించాలని రాబోయే ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించాలని తెలిపినారు. గత 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పై కొంతమంది చెంచాలు వారి సంఘాలను అడ్డుపెట్టుకొని విమర్శలు చేస్తే ఊరుకునేలేదని మార్చి 1వ తేదీన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన వ్యక్తులకు ప్రతి మండల కేంద్రంలో గ్రామాలలో వారి ఆత్మ శాంతించాలని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ కార్యకర్త వారి మండల కేంద్రం గ్రామాలలో అమరులైన వారికి నివాళులు అర్పించాలని తెలిపినారు.

# శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వేముల వీరేశం దంపతులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28**
రామన్నపేట మండలం నిదాన్ పల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహోత్సవముల భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించిన, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు.



# రామన్నపేట మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంగా ప్రకటించాలి

## కామ్రేడ్ రెబ్బసు రాములు సిపిఐ జిల్లా నాయకులు రామన్నపేట




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28**
కేంద్ర ప్రభుత్వం మరియు డేలిమిటేషన్ కమిటీ సమన్వయంతో కొత్తగా 2026 సంవత్సరంలో అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంట్ నియోజకవర్గాలు కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజన చేపట్టబోతుంది. అందుకు అనుకూలంగా భువనగిరి పార్లమెంటు పరిధిలో రామన్నపేట నియోజకవర్గాన్ని తిరిగి రామన్నపేట కేంద్రంగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకులు రెబ్బాస్ రాములు. సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ. సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్. ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట నియోజకవర్గం నాడు అసెంబ్లీ ఏర్పాటులో 1952 లో ఈ నియోజకవర్గానికి ఆరు మండలాలతో కలిపి రామన్నపేట అందుబాటులో, ఉంటుందని గమనించి ఇక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రామన్నపేట, వలిగొండ ,ఆత్మకూర్ మోత్కూర్ ,గుండాల ,శాలిగౌరారం మండలంలోని రామంజపురం, ఉప్పలంచ, గ్రామాలు మరియు నార్కట్పల్లి మండలంలోని అమ్మనబోలు, పల్లెపాడు హంసలోని బాయి కలిపి నియోజకవర్గంగా రామన్నపేట కేంద్రం నియోజకవర్గం ప్రకటించడం జరిగింది. నాట్ నుండి నేటి వరకు 2008 వ సంవత్సరం వరకు ఎలాంటి ఇబ్బందుల్లో ఇక్కడ ప్రజలకు జరగలే కానీ 2008 సంవత్సరంలో రామన్నపేట నియోజకవర్గం జనాభా శాతం తప్ప ఉన్నదని నియోజకవర్గాన్ని డెలివిటేషన్ కమిటీ రద్దుచేసి హుజూర్నగర్ మండలాన్ని అసెంబ్లీ కేంద్రంగా ప్రకటించారు. రద్దు చేసే సమయంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుంది. ఇక్కడ నియోజవర్గం ఎమ్మెల్యేగా మాజీ మంత్రివర్యులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రామన్నపేట నియోజకవర్గంలోని ప్రజలంతా పలు మండలాలలో ప్రజలు ఆయా పార్టీలు సిపిఐ, సిపిఎం, టిడిపి, బిజెపి, టిఆర్ఎస్ ఒక నెల రోజుల పాటు ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి గాని ఇక్కడ పెడచెవిన పెట్టినారు. అప్పటినుండి ఈ మండలాలు వలికొండ భువనగిరి కేంద్రానికి ఆత్మకూరు, గుండాల, ఆలేరు మండలానికి మోత్కూరు, తుంగతుర్తి కేంద్రానికి రామన్నపేట ను నగరికల్ కేంద్రానికి ఆరు ముక్కలుగా విడదీశారు. ఇక్కడ ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే ఇప్పుడు జరిగే అసెంబ్లీ ప్రతిపాదనల భాగంగా 2025 నుండి 26 వరకు ఆయా రాష్ట్రాలలో ప్రతిపాదనలు జరుగుతున్న సందర్భంగా మన రాష్ట్రం నుండి కూడా రామన్నపేట నియోజకవర్గం కేంద్రంగా చౌటుప్పల నారాయణపురం వలిగొండ మోత్కూరు ఆత్మకూరు మండలాలను కలిపి రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ కమిటీ ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కోరుతూ మరియు డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అతి త్వరలో ఈ ప్రాంత ప్రజలను మరి వివిధ పార్టీల ప్రజా సంఘాల నాయకులను మాజీ సర్పంచులు ఎంపిటిసి లో జడ్పిటిసి లో కౌన్సిలర్లు ఈ ప్రాంత ప్రజల పక్షాన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని అతి త్వరలో రూపొందిస్తామని, అసెంబ్లీ నియోజకవర్గం రామన్నపేట అయ్యే అంతవరకు ఇప్పటినుండి 2026 వరకు ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ మండల నాయకులు వీరమల్ల ముత్తయ్య, ఊట్కూర్ బగమంతా, రామోజీ నరసింహ చారి, ఊట్కూర్ కృష్ణ, కళ్లెం దశరథ, రచ్చ యాదగిరి, యాదగిరి జంపాల అంజయ్య. ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రకటనలో తెలిపారు.

# నేటినుంచి టిజి ఎప్‌సెట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**
రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి ఎప్‌సెట్(ఇఎపిసెట్) ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ పక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కావాల్సిన ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ పక్రియ వాయిదా పడింది. ఒక పేపర్‌కు హాజరయ్యే విద్యార్థులు రూ.900 ఫీజు ఉండగా, ఎస్‌సి ఎస్‌టి వికలాంగులకు రూ.500, రెండు పేపర్లకు హాజరయ్యే విద్యార్థులు రూ.వెయ్యి, ఎస్‌సి ఎస్‌టి వికలాంగులకు రూ.1800 చెల్లించాలి. ఏప్రిల్ ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. పిజి ఎప్‌సెట్(ఇఎపిసెట్) దరఖాస్తులు ఈసారి దరఖాస్తులు తగ్గే అవకాశాలు ఉన్నాయి. వృత్తి విద్యా కోర్సులలో రాష్ట్రంలో 15 శాతం సీట్లకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం తొలగించిన నేపథ్యంలో కేవలం తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోనున్నారు. గత కొన్నేళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఏటా మూడు లక్షలకుపైగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈసారి 2 నుంచి 3 లక్షల లోపే దరఖాస్తులు ఉండే అవకాశం ఉంది. గత ఏడాది ఎప్‌సెట్ పరీక్షకు 3,54,803 మందికి దరఖాస్తు చేసుకోగా, ఇంజినీరింగ్ విభాగానికి 2,54,543 మంది, అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి 1,00,260 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి ఎప్‌సెట్ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గనున్నట్లు తెలుస్తోంది.

# శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 28**

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆలంపల్లి వెంకటయ్య విజయలక్ష్మి అలంపల్లి అనిత అరుణ్ కుమార్ వారిచే మహా అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వీకరించారు తెల్లవారుజామున స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, ఉపాధ్యక్షులు వీరమల్ల యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు వేన్నం శేఖర్, బొలుసాని సత్యనారాయణ, ఎర్ర వెంకటయ్య, చేనమోని రాములు, ఉప్పల యాదయ్య బొడ్డు మహేష్,ఎల్లంకి రవికుమార్, గోవింద్ రవికుమార్, గోవిందు ప్రసాద్, సముద్రాల నగేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి లింగయ్య





**వెలుతురు, సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28:**

సం స్థాన్ నారాయణ పూర్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శిగా పనిచేసిన కురిమిద్ద లింగయ్య రెండో వర్ధంతి సందర్భంగా సిపిఐ నారాయణపురం మండల పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా సీపీఐ పార్టీ కార్య వర్గ సభ్యుడు బచ్చనగొని గాలయ్య యాదవ్ ల ఆధ్వర్యం లో ఘనంగా నివాళ్లు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగయ్య పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు, ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్ లో ఉంటూ అన్ని సమస్యలకు పరిష్కారం వచ్చే విధంగా పోరాటాలు చేసి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల సీపీఐ పార్టీ కార్యదర్శి దుబ్బాక భాస్కర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ మైనారిటీ బాలురా గురుకుల పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :**

సంగారెడ్డి జిల్లా:-నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు తమ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ, శాస్త్రీయ ధృక్పథాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎం.ఏ ఖాదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో శాస్త్రీయ అవగాహన ఎంతగానో అవసరమని, ఇలాంటి ఫెయిర్లు విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచేందుకు ఉపయోపడతాయని తెలిపారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంతో ఆకట్టుకున్నాయని, శాస్త్రీయ పరిశోధనలను అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన అనేక సైన్స్ మోడల్స్ ప్రదర్శించబడ్డాయి. వాటిలో నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ, నీటి సంరక్షణ, రోబోటిక్స్ వంటి అంశాలపై ప్రదర్శనలున్నాయి. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలేజీ కోఆర్డినేటర్ రాములు, స్కూల్ కోఆర్డినేటర్ జాకీర్, సైన్స్ టీచర్లు రమేష్ రెడ్డి, ఆప్ర సుల్తాన, భారతి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఊరుకునేది లేదు

## ఇక ఉద్యమిస్తాం.

**మేకపోతుల వెంకటరమణ, కేజీకేపస్ రాష్ట్ర అధ్యక్షులు.**



**మహబూబాబాద్ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 28:**

కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకపోతే ఊరుకునేది లేదని ఊరురా ఉద్యమిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. శుక్రవారం రోజున దంతాలపల్లిలో గుండగాని లింగయ్య అధ్యక్షతన జరిగిన కల్లు గీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని, ఏడాది కాలంలో ఎన్నోసార్లు మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. ప్రమాద నివారణకు 20 వేల సేఫ్టీ కిట్టులు తప్ప ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా ఏడాది నుండి ఇవ్వడం లేదని మేనిఫెస్టోలో మాత్రం నెల రోజుల లోపు ఇస్తామని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన కాటమయ్య రక్షణ కవచం ఈ 8 నెలల కాలంలో 20 వేలు మాత్రమే పంపిణీ చేశారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్, టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనములోని ప్రాజెక్టు ప్రారంభించాలని అన్నారు. ప్రమాదానికి గురయ్యే వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేశారని వీటిని వెంటనే కొనసాగించాలన్నారు, ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలని,.ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, వృత్తి పెన్షన్ 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు, మార్చిలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో 5 వేల కోట్లు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. ఇంకా ఈ సదస్సు లో ముఖ్య సలహాదారులు గునిగంటి మోహన్, జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, డోర్నకల్ మండల అధ్యక్షులు మేకపోతుల అంజయ్య, PACS చైర్మన్ సంపేట రాము గౌడ్ ,గౌరవ అధ్యక్షులు కొత్త కొమురెల్లి ,సలహాదారులు కొత్త అంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి తండ రాములు తదితరులు పాల్గొన్నారు.





# ఇసుక పాలసీని మారిస్తే మరో ఉద్యమం తప్పదు: సర్వి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28:**

టీజీఎండిసి ఎండి సుశీల్ కుమార్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇసుక లారీ యజమానుల సంఘాల అధ్యక్షులతోటి ఖైరతాబాద్ లోని టీజీఎండిసి కార్యాలయంలో శుక్ర వారం సమావేశం కావడం జరిగింది ఈ సమావేశంలో టీజీఎండిసి ఎండి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను డోర్ టు డోర్ డెలివరీ చేయాలనే ఆలోచనలో భాగంగా ఇసుక పాలసీలో మార్పులు చేయనున్నట్టు లారీ యజమానుల సంఘాల ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది , దీనికి స్పందించిన ఇసుక లారీల ప్రతినిధులు దేశానికే ఆదర్శంగా ఉన్న తెలంగాణ ఇసుక పాలసీని మారిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ముక్త ఖంఠంతో ఖండించడం జరిగిందని సర్వి యాదయ్య గౌడ్ హెచ్చరిక చేశారు, ఈ నూతన ఇసుక పాలసీ మూలంగా వినియోగదారుడు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వినియోగదారులతో పాటు ఇసుక రవాణాదారలమైన మేము కూడా తీవ్రంగా నష్టపోతామని ప్రభుత్వానికి ఇసుక లారీల ప్రతినిధులుగా తెలియజేయడం జరిగిందని యాదయ్య గౌడ్ తెలిపారు , దేశానికే ఆదర్శప్రాయమైనటువంటి మన తెలంగాణ ఇసుక పాలసీలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు,సూక్ష్మ ఆ లోపాలను సవరించుకుంటే ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటుగా వినియోగదారులు కూడా ఇసుక అందుబాటు ధరలో దొరుకుతుందన్నారు,ఇసుక క్వారీలలో లోడింగ్ను వేగవంతంచేయాలి, అదేవిధంగా ఆన్లైన్ ఇసుక బుకింగ్ లో టీజీ ఆన్లైన్ వల్ల జరుగుతున్నటువంటి మోసాలను వెంటనే పసిగట్టి ఇసుక బుకింగ్ విధానంలో పారదర్శకతను పెంచాలి,ఇసుక క్వారీలలో కాంటాలను ఏర్పాటు చేసి ఓవర్ లోడ్ ను అరికట్టాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీనరేజ్ కడుతున్నాము కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడనైనా అన్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని యాదయ్య గౌడ్ తెలిపారు,ఇసుక లారీ యజమానుల సంఘాల ప్రతినిధులు అధికారులకు తెలియజేయడం జరిగింది.కాదూ,కూడదు అని నూతన ఇసుక పాలసీని తెచ్చి దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచినటువంటి తెలంగాణ ఇసుక పాలసీని మారిస్తే గనక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి లక్షలాది కుటుంబాలు రోడ్ల మీద పడే అవకాశం ఉంటది కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని యాదయ్య గౌడ్ ప్రభుత్వానికి ఆయన హెచ్చరిక చేశారు,ఆయా సంఘాల నాయకులు అభిప్రాయం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సర్వి యాదయ్య గౌడ్ తో పాటు సర్వి రాజు గౌడ్,నర్రి వెంకన్న,ఎండి సలీం,కాసుల జంగయ్య గౌడ్,బల్వంత్ రెడ్డి,కృష్ణ గౌడ్,జగదీష్ యాదవ్,కృష్ణ,కాసుల మహేష్ గౌడ్,కొండే శ్రీశైలం,దేవనబోయిన మహేష్ యాదవ్,గుండు లింగన్న గౌడ్, కొసనం శేఖర్ రెడ్డి,పందుల యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వంటల గణేష్ యాదవ్, నర్రి లింగస్వామి మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు,



# తూప్రాన్ శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

- **250 ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులు**
- **ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసిన మున్సిపల్ కమిషనర్**




**తూప్రాన్ వెలుతురు ఫిబ్రవరి 28:**

తూప్రాన్ శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు 250 ప్రాజెక్టులను ప్రదర్శించి నైపుణ్యత చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు, శీల్డులను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను వారు అభినందించి మున్ముందు మరింత రెట్టింపు ఉత్సాహం తో ప్రావీణ్యత సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి ఏజీఎం రమణరావు, అర్.ఐ చక్రి , జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ రవి, డీన్ అశోక్, సి ఇన్చార్జి రాజేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదివారం నుంచి శ్రీ కృష్ణ అష్టాంగ యోగ సెకండ్ బ్యాచ్ ప్రారంభం

**తూప్రాన్, వెలుతురు ఫిబ్రవరి 28:**

తూప్రాన్ పట్టణంలోని ఆరోగ్య అభిమానులు కోరికపై అందరికీ ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంతత అందించాలనే ఉద్దేశ్యంతో 11 రోజుల శిబిరాన్ని ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ శివ శివాని పంక్షన్ హాల్ లో పరిచయ కార్యక్రమం తో ప్రారంభిస్తున్నట్లు యోగా నిష్ణాతులైన పూజ్య శ్రీ ఆచార్యులు శ్రీకోటి కళింగరాజు గురిజి తెలిపారు. అష్టాంగ యోగ శిబిరం ద్వార సంపూర్ణ ఆరోగ్యం అందించిన సుధీర్ఘ అనుభవం తో దేవో దేవాలయ ప్రోక్తూహ జీవో దేవో సనాతన ధర్మంలో జబ్బులు తగ్గించడమే ఆరోగ్యం కాదు, జబ్బులు రాకుండా చేయడమే ఆరోగ్యం గురించి గురు ముఖంగా సాధన చేయండి సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షు పొందాలని పిలుపునిచ్చారు. ఈ యోగ సాధన ద్వార వ్యాధి నిరోధక శక్తి, సంకల్ప శక్తి, సహణ శక్తి, జ్ఞాపక శక్తి, ప్రతి కణానికి శక్తి, విశ్వ శక్తి, ప్రాణ శక్తి, ప్రకృతి జీవన విధానం, అందం, యవ్వనం, ముఖంలో తేజస్సు, శరీర అవయ శుద్ధి, పాజిటివ్ థింకింగ్, అక్యుప్రెజర్, లాఫింగ్ థెరపీ, ధ్యానం, పిజికల్ ఎక్సర్ సైజులు, శక్తి నిచ్చే ప్రాణాయామం, శరీర పోషకాహారం, ప్రత్యేక ఆసనాలు, సూర్య నమస్కారాలు,శంఖు ప్రక్షాళన, ఆధ్యాత్మికంగా ఎదుగుదల, నేను ఎవరు? భగవంతుడు ఎవరు? నే పలు ఆసక్తికర విషయాలు శాస్త్రీయంగా విశ్లేషించి యధార్థ విషయాలను అరటి పండు వలిచి పెట్టినట్లు యోగా లోని రహస్యాలు తెలుసుకుంటూ గురుముఖంగా యోగ సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మంచి ఉత్తమ ఫలితం తప్పనిసరిగా వస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి జబ్బులు రాకుండా ఉన్న జబ్బులు తొలగించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొనండి అని అన్నారు. ఎన్ని రకాలుగా మందులు వాడినా తగ్గని దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలకు ఈ శిక్షణలో చక్కని యోగ సాధనతో పాటు అన్ని రకాల విటమిన్లు, ప్రోటీన్లు, మినరల్స్ తో కుడిన పోషక అమృత ఆహారం ప్రతి రోజు అందించబడునని తెలిపారు. మాంసా హారం తినేవారు, టీ, కాఫీ, మద్యం సేవించే వారు కూడా ఈ శిక్షణలో పాల్గొనవచ్చు నని తెలిపారు. ఇంకా ఇతర వివరాలకు జీ. రవినాథ్ ఫోన్ నెంబర్ 8465852134, లేదా గురిజీ సేల్ ఫోన్ నెంబర్ 9396267660 లో సంప్రదించవచ్చు అని తెలిపారు.







# శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని దర్శించుకున్న బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి....



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని స్వయంభు శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన చిన్నమైల్ అంజి రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి దర్శించుకుని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారితోపాటు పూజారులు మోహన్ జోషి, వినోద్ మహారాజ్, కృష్ణ గారు, బీజేపీ రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, బీజేపీ పార్టీ న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఓంకార్ యాదవ్, భారతీయ యువ మోర్చా అధ్యక్షులు విష్ణు సునార్, సీనియర్ నాయకులు శ్రీధర్ మహా రాజ్, నర్సింలు, వీరారెడ్డి, లక్ష్మారెడ్డి, రామ్ రెడ్డి, మహేష్, వివిధ మం డలాలకు చెందిన అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌కు చేరుకున్న కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్

**హైదరాబాద్, ఫిబ్రవరి28( వెలుతురు):**

డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కాన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు. టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ, అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఈషా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట

**కాలుష్య నియంత్రణ బోర్డు ఆదేశాలు పాటిస్తుందని వెల్లడి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28( వెలుతురు):**
ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట దక్కింది. కోయంబత్తూరు వెల్లియన్‌గిరి కొండలో నిర్మించిన ఈశా ఫౌండేషన యోగా, ధ్యాన కేంద్రంపై నిర్బంధ చర్య ఏదీ ఉండరాదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్; ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కాలుష్య నియంత్రణ బోర్డు జారీ చేసిన పర్యావరణ నిబంధనలు, ఆదేశాలు అన్నిటినీ యోగ, ధ్యాన కేంద్రం పాటిస్తుందని బెంచ్ తెలియజేసింది.వెల్లియన్‌గిరి కొండ దిగువన సరైన పర్యావరణ అనుమతి లేకుండా భవనాల నిర్మాణంపై జగ్గీ వాసుదేవ్ సారథ్యంలోని ఈశా ఫౌండేషన్‌కు తమిళనాడు కాలుష్య నివారణ బోర్డు (టిఎన్‌పిసిబి) జారీ చేసింది. ఈ నోటీసులను రద్దు చేసిన మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం కోర్టు శుక్రవారం నిరాకరించింది. యోగ, ధ్యాన కేంద్రాన్ని విస్తరించే పక్షంలో సముచిత ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి తీసుకోనున్నట్లు బెంచ్ తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వు అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు ఆనవాయితీని సృష్టించబోదని, కేసు విలక్షణ వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీ చేయడమైందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కోయంబత్తూరులో ఈశా ఫౌండేషన్ ఏర్పాటు చేసినవి విద్య కేటగరీ కిందకు వస్తాయని పేర్కొంటూ హైకోర్టు 2022 డిసెంబర్ 14న టిఎన్‌పిసిబి నోటీసును కొట్టివేసింది. 2021 నవంబర్ 19న బోర్డు జారీ చేసిన నోటీసును హైకోర్టు కొట్టివేసి, ఈశా ఫౌండేషన్ పిటిషన్‌ను అనుమతించింది. ముందస్తు పర్యావరణ అనుమతి లేకుండా వెల్లియన్‌గిరి కొండ దిగువన భవనాల నిర్మాణంపై బోర్డు సంజాయిషీ నోటీస్ జారీ చేసింది.

## గత పదేళ్లలో టన్నెల్ ఎందుకు పూర్తి చేయలేదు

- హరీష్ రావు అసలు విషయాలు మాట్లాడాలి
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అని హరీశ్ రావు అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేక పోయారన్నారు. హరీశ్ రావు సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడని ఎద్దేవా చేశారు. అడిగిన దానికి తప్ప.. అన్నిటికి హరీశ్ రావు స్పందిస్తారని విమర్శించారు. ప్రమాదం జరగగానే హరీష్ రావు ఎందుకు రాలేదని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కి హరీష్ రావు వంద వాహనాల్లో యుద్ధానికి వెళ్లినట్టు వచ్చారు. అడిగిన దానికి తప్ప.. అన్నింటికీ ఆయన స్పందిస్తారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేకపోయారు. డబ్బులు లేక తవ్వలేదా ఎస్ఎల్‌బీసీ లేదా.. కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని తవ్వలేదా?. హరీష్ సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడు. ప్రమాదం జరగగానే హరీష్ ఎందుకు రాలేదు. నేను ఒక్కడినే టన్నెల్ లోపలికి వెళ్ళాను. టన్నెల్‌లోకి వాటర్, బురద వచ్చి ముసుకుని పోయింది. అది తీస్తే మరలా వరద వస్తది కదా. 8 మందిని తీయడానికి 100 మంది లోపలికి పోయారు. బురద, నీళ్లు వస్తున్నప్పుడు మళ్ళీ ప్రమాదం జరిగితే.. ఇంకో ఘటన జరుగుతుంది కదా?. జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. జాతీయ సంస్థలు అన్నీ వచ్చాయి, ఆ సంస్థలు చెప్పినట్టు చేస్తున్నాం' అని మంత్రి జూపల్లి తెలిపారు. 'జిల్లా మంత్రిగా నేనే టన్నెల్‌లోకి వెళ్లి వచ్చా. మమ్మల్ని రానివ్వలేదు అని కొందరు డ్రామా చేశారు. రావడానికి అనుమతి ఇచ్చింది మేమే, రాజకీయ లబ్ది కోసం డ్రామా చేస్తున్నారు. మీరేమైనా అధికారంలో ఉన్నప్పుడు అనుమతి ఇచ్చారా?. వచ్చి చూడాలి అనుకుంటే.. 100 వాహనాల్లో వస్తారా?. పాలమూరు రంగారెడ్డిలో ప్రమాదం జరిగితే కేసీఆర్ వచ్చాడా?.. పవర్ హౌస్ మునిగితే కేసీఆర్ వచ్చాడా?, మంత్రి వచ్చాడా?.. కొండగట్టు ప్రమాదంలో 65 మంది చనిపోతే కేసీఆర్ వెళ్ళాడా?.. కాళేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినపుడు కేసీఆర్, హరీష్ పోయాడని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

## మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

- దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం
- ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడ

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**
రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

# ఖేడ్ లో ఆవిష్కృతం కావున అద్భుత ఘట్టం

- వెల్లి విరియనున్న ఆధ్యాత్మిక దైవ శోభ
- ప్రారంభానికి ముస్తాబవుతున్న మహా మార్కండేయ ఆలయం
- యతీశ్వరులు, మునులు, సాధుసంతుల ఆధ్వర్యంలో మార్చ్ మూడు నుండి ఆరు వరకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు



**మునుల్లో శ్రేష్టం మార్కండేయుడు బ్రహ్మ సూత్ర లింగం విశిష్టత..**

- మలమంచి గురురాజు శర్మ

దైవ చింతన పరమ పవిత్రమైన బ్రహ్మసూత్ర లింగాన్ని నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మహా మార్కండేయ దేవాలయంలో ప్రతిష్ఠించడం తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా మారి, ఆధ్యాత్మిక, దైవచింతనకు చరిత్రలో శాశ్వతంగా భక్తుల పాలిట అక్షయపాత్రగ, కోరికలు తీర్చే మహిమాన్విక ఆలయంగా నిలుస్తుంది.

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :**
సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గంలో భక్త చింతన, దైవ భక్తులకు కొదవేలేదు. యతీశ్వరులు, మునులు, సాధుసంతువులు నడయాడుతున్న పుణ్యభూమిగా నారాయణఖేడ్ నియోజకవర్గం విరాజిల్లుతుంది. ఖేడ్ నియోజకవర్గం కర్ణాటక,మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దులు పంచుకొని విభిన్న భాషల సంస్కృత సంప్రదాయాలకు నెలవైంది. ఎన్నో అద్భుత చారిత్రాత్మక ఆలయాలు ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణం శివారులో వెంకటాపూర్ చౌరస్తా వద్ద తూర్పుకి అభిముఖంగా విశిష్టమైన మార్కండేయ మహా ఆలయ నిర్మాణానికి పద్మశాలి మార్కండేయ వంశస్థులు పూనుకున్నారు. సరిగ్గా 2023 ఆగస్టు నెలలో ప్రారంభమైన ఆలయ నిర్మాణ పనులు 2025 మార్చి మూడు నుండి ఆరు వరకు అత్యంత వైభవోపేతంగా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి.

### మహా మార్కండేయ పురాణం

అనగనగా మృకండుడు అనే రుషి ఉండేవారు. మృకండునికి మరుద్వతి అనే సాధ్వి భార్యగా ఉండేది. భగవన్నామస్మరణలో హాయిగా జీవితాన్ని గడుపుతున్న ఆ దంపతులకి ఒకటే లోటు. వారికి పిల్లలు లేరు! సంతానభాగ్యం కోసం వారిద్దరూ వారణాశి క్షేత్రానికి చేరుకుని శివుని పూజించడం మొదలుపెట్టారు. ఆ దంపతుల దీక్షకు మెచ్చిన శివుడు వారి ముందు ప్రత్యక్షం అయ్యాడు. కానీ ఆ పరమేశ్వరునికి వారిని పరీక్షించాలని అనిపించిందో ఏమో తప్పకుండా పుత్రసంతానాన్ని ప్రసాదిస్తాను. కానీ ఎలాంటి పుత్రుడు కావాలో మీరే నిర్ణయించుకోండి. సుదీర్ఘకాలం జీవించే దుర్మార్గుడు కావాలా లేకపోతే పదహారు సంవత్సరాలు మాత్రమే జీవించే గుణవంతుడు కావాలా?అని అడిగాడు. వ్యక్తిత్వం లేనివాడు ఎన్ని రోజులు ఉంటే మాత్రమేం, మాకు గుణవంతుడైన అల్పాయుష్కుడే కావాలి అని కోరుకున్నారు మృకండుని దంపతులు. అచిరకాలంలోనే ఆ దంపతులకు వెలుగురేఖలాంటి ఓ బాలుడు కలిగాడు. మృకండుని కుమారుడు కాబట్టి అతనికి మార్కండేయుడు అన్న పేరు వచ్చింది. శివుని మాటలకు తగినట్లుగానే మార్కండేయుడు సకలగుణాభిరాముడు! బాల్యం తీరకుండానే సకల శాస్త్రాలనూ ఔపోసన పట్టాడు మార్కండేయుడు. మరో పక్క వ్యక్తిత్వంలోనూ తనకు సాటి లేదనిపించుకున్నాడు. ఇలా ఉండగా ఓసారి మృకండుని ఆశ్రమానికి సప్తరుషులు వచ్చారు. మార్కండేయుని చూడగానే అతనికి త్వరలోనే ఆయుష్షు తీరనుందని వారికి అర్థమైంది. మార్కండేయుని బ్రహ్మదేవుని వద్దకు తీసుకుపోయారు సప్తరుషులు. మార్కండేయుని చూసిన బ్రహ్మ, అతడిని నిరంతరం శివారాధన చేస్తూండమని సూచించాడు. అందరూ కలిసి, శివనామస్మరణ చేత అకాలమృత్యువు దరిచేరదని మార్కండేయునికి తెలియచేశారు. పద్దల మాటల మేరకు ఒక శివలింగం ముందర కూర్చుని శివధ్యానాన్ని మొదలుపెట్టాడు మార్కండేయుడు. ఒకపక్క అతని మృత్యుఘడియలు సమీపిస్తున్నాయి. మరో పక్క నోటి నుంచి శివనామస్మరణ ఆగడం లేదు సరికదా ఒకో నిమిషం గడిచేకొద్దీ మరింత జోరుగా సాగుతోంది. యముని ఆదేశం మేరకు మార్కండేయుని తీసుకురావడానికి బయల్దేరారు యమభటులు. కానీ మార్కండేయుని తీసుకురావడం కాదు కదా! అతని దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయారు. ఇక ఆ పిల్లవాడిని తానే స్వయంగా తీసుకురావాలనుకున్నాడు యముడు. తన వాహనమైన మహిషాన్ని అధిరోహించి, యమపాశాన్ని చేతపట్టి మార్కండేయుని వైపు సాగిపోయాడు. ఆ ధ్యానాన్ని ఆపి ఇవతలికి రా! నీ మృత్యువు సమీపించింది అని హుంకరించాడు యముడు. కానీ యముని మాటలను విన్న మార్కండేయుడు ఇవతలికి రాలేదు సరికదా, గట్టిగా ఆ శివలింగాన్ని పట్టుకుని మృత్యుంజయ మంత్రాన్ని పఠించడం మొదలుపెట్టాడు. ఇక యమునికి ఏం చేయాలో దిక్కుతోచలేదు. ఆఖరి అస్త్రంగా తన పాశాన్ని మార్కండేయుని మీదకు వదిలాడు. కానీ మార్కండేయునితో పాటుగా ఉన్న శివలింగానికి ఆ పాశం తగలగానే శివుడు కాలరుద్రుడై బయటకు ఉరికాడు. తన మీదకీ, తన భక్తుని మీదకీ పాశాన్ని విడుస్తావా అంటూ యముడిని ఒక్కపెట్టున సంహరించాడు. ఆ సందర్భంలోనే శివునికి కాలాంతకుడు అనే బిరుదు వచ్చింది. అంటే కాలాన్ని/మృత్యువుని సైతం అంతం చేసినవాడు అని అర్థం. కానీ యుముడే లేకపోతే ఈ లోకంలో చావుపుట్టుల జీవనచక్రం ముందుకు సాగేదెలా! అందుకని దేవతలందరి ప్రార్థన మేరకు శివుడు శాంతించి తిరిగి యముడిని జీవింపచేశాడు. అయితే మార్కండేయుని జోలికి అతను ఇక రాకూడదనీ, ఆ మాటకు వస్తే శివభక్తులు ఎవ్వరినీ కూడా నరకానికి తీసుకుపోకూడదనీ హెచ్చరించి వదిలివేశాడు పరమేశ్వరుడు. ఈ ఘట్టం తమిళనాడులోని తిరుక్కడయూర్ అనే ప్రాంతంలో జరిగిందని ఓ నమ్మకం. కార్తీక మాసంలో ఈ ఆలయంలో విశేషమైన పూజలు జరుగుతాయి. మార్కండేయుడు అప్పటి నుంచి చిరంజీవిగా ఉండటమే కాకుండా, అష్టాదశ పురాణాలలో ఒకటైన – మార్కండేయ పురాణాన్ని కూడా రాశాడు. శివకేశవుల లీలలే కాకుండా దేవీమాహాత్మ్యం కూడా లోకంలో నిలిచిపోయేలా ఈ పురాణం సాగుతుంది.



**యువకుల్లో దైవచింతన పెరగాలి**

- గోస్కె శ్రీనివాస్

కలియుగంలో దైవం ఒక పాదం మీదే నడుస్తున్న తరుణంలో యువకుల్లో, యువతుల్లో దైవచింతన పెరగాలని తద్వారా పెట్రేగిపోతున్న సామాజిక రుగ్మతలని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. దైవచింతన ద్వారా అనేక ప్రతికూల అంశాలు అనుకూలంగా మారుతాయి. మార్కండేయ మహర్షి స్ఫూర్తిని యువకులు



**కార్యక్రమాలను విజయవంతం చేయండి**

- చిప్ప అనంతం

మార్చి మూడో తారీకు నుండి ఆరో తేదీ వరకు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో నియోజకవర్గ పద్మశాలి కుల బాంధవులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యతీశ్వరుడు మునులు సాధు సంతువులు చెప్పే ప్రవచనాల కార్యక్రమాల్లో విజయవంతం చేయాలి.



**ఆలయ నిర్మాణంలో సమిష్టి కృషి**

- గున్నాల నర్సింలు

ఆలయ నిర్మాణం ప్రారంభించినప్పటి నుండి కుల బాంధవులు ప్రజలు రూపంలో అందించినటి సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణం శరవేగంగా కొనసాగింది. నీకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు ఆ మార్కండేయ మహర్షి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్న.

## వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**
2025–26 విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి గ్రామీణాభివృద్ధి, విద్య, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, వెనుకబడిన తరగతులు, మైనార్టీ సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, అభివృద్ధి పనుల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025–26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తయారు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరగతుల వారిగా విద్యార్థినీ, విద్యార్థులకు



సంబంధించిన కొలతలు తీసుకొని జిల్లాలో గుర్తించబడిన 630 స్వయం సహాయక సంఘాల సభ్యుల సమన్వయంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ఎం.బి. రికార్డులు పూర్తి అయిన వాటికి చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సంక్షేమశాఖల పరిధిలో విద్యార్థినీ, విద్యార్థుల సంక్షేమం దిశగా వసతిగృహాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాలలో తప్పనిసరిగా నిద్ర చేయాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతిగృహంలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలని, విద్యార్థులకు అందించవలసిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దినపత్రికలలో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు తక్షణమే స్పందించి వివరణ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో నిరుద్యోగుల ప్రస్తావన ఏదీ

- నిరుద్యోగ భృతి హామీలను విస్మరించిన ప్రభుత్వం
- కాకినాడ పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి

**కాకినాడ,ఫిబ్రవరి28( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ రేటు 17.5 శాతం వుండగా వారికి నిరుద్యోగ భృతి కోసం వార్షిక బడ్జెట్ లో కేటాయింపులు చేయక పోవడం అత్యంత దురదృష్టకరం అని,నిరుద్యోగులకు ఇది పూర్తిగా నిరాశ కల్పించిందని కాకినాడ పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటనలో విడుదల చేశారు. ధరల స్థిరీకరణకు తగిన కేటాయింపులు లేక పోవడం ఆందోళన కరంగా వుందన్నారు. ఆర్ అండ్ బి నిధులు దారుణంగా తగ్గించడం విచిత్రంగా వుందన్నారు. ఏపి అప్పు రూ.9లక్షల 75వేల కోట్లు వుండగా రూ.3లక్షల22వేల కోట్ల బ్జడెట్ ప్రవేశపెట్టినప్పటికీ వార్షిక ఆదాయం మేరకు రూ.80వేల కోట్ల లోటు కనపడుతోందని రాష్ట్రానికి అప్పుల సామర్థ్యం లేకపోయినప్పటికీ అదనపు పన్నుల విధింపుతో మరిన్ని అప్పులు తెచ్చుకునే వెసులు బాటుకు భర్తీ చేసే తంతు మినహా వనరుల వృద్ధి అజెండా కనిపించలేదన్నారు. ప్రత్యేక హోదా తంతు లేక పోవడం, ప్రత్యేక ప్యాకేజీ ఆవిరి అయిపోవడం వలన ఏటా లక్ష కోట్ల అప్పు తప్ప గతి తప్పిన తంతుగా కూటమి బ్జడెట్ తీరు ఎన్నికల హామీల అజెండాకు చెందిన భవిష్యత్ ప్రయోజనాలు నెరవేర్చే దిశగా లేదన్నారు. రైతులకు గిట్టు బాటు ప్రయోజనాలు మృగ్యమయ్యాయన్నారు. కార్మిక శ్రామిక మహిళ ఉద్యోగ ప్రయోజనాలు కరువయ్యాయన్నారు. జనాభా ప్రాతిపదికగా చూస్తే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ నిధులు వేల కోట్ల వ్యత్యాసంలో అంతంత మాత్రంగానే వున్నాయన్నారు. నగర పట్టణీకరణ ప్రణాళికా వ్యయం కుదించుకు పోయిందన్నారు.

నియోజక వర్గాలకు అభివృద్ధి నిధులు లేకపోవడం తీవ్రనిరాశ కలిగించిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కి రూ.359 కోట్లు విదల్చడం వలన ప్రయోజనాలు నెరవేరవన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై జి ఎస్ టి భారం తగ్గించకపోవడం వలన వ్యయ భారాలు పెరుగుతాయన్నారు. మద్యంపై జి ఎస్ టి లేక పోవడం వలన ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం కాకుండా చేయలేక పోయారన్నారు. బ్జడెట్ లో కాకినాడ జిల్లాకు లభించే ప్రయోజనాలు శూన్యం కాబడ్డాయన్నారు. అభివృద్ధి కోసం చకోర పక్షుల్లా ఎదురు చూడటం తప్ప గత్యంతరం లేని పరిస్థితుల్లో 2025–26 వార్షిక బ్జడెట్ ను అంకెలగారడీ గా మమ అనిపించారని రమణ రాజు ఆ ప్రకటన లో తెలిపారు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**

బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ ఘనతను స్మరించుకుంటూ, విద్యార్థులకు శాస్త్రానికి సంబంధించిన అవగాహన పెంచే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి, వివిధ ప్రయోగాలు చేసి, తమ ప్రతిభను చాటారు. డైరెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం మన అభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తుంది. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను సాధించాలని, పరిశోధనా తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రాజారమేష్, సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ . వెంకటరెడ్డి, కే. అపర్ణ, కె.ఆలేఖ్య , డి. సాయి సంజన, పి. శ్రావణి, వి. అపర్ణ . విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రంలోని విభిన్న అంశాలపై నిర్వహించిన క్విజ్, పోటీలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

# ఘనంగా టైలర్స్ డే



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**

బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం విలియం హౌ జయంతి సందర్భంగా టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విలియం హౌ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గెల్లీ రాజలింగు మాట్లాడుతూ విలియమ్స్ పుట్టినరోజు సందర్భంగా టైలర్స్ డే కార్యక్రమాన్ని ప్రతియేట నిర్వహిస్తున్నామన్నారు. విలియం హౌ కుట్టు మిషన్ కనిపెట్టి ఎందరికో జీవనభృతిని అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమాజంలో మహిళలు సైతం ఆర్థిక సాధికారతను సాధించేందుకు కుట్టు మిషన్ కారణం అన్నారు. కుట్టుమిషన్ యంత్రం నేటిసమాజంలో పురుషులు, మహిళలకు సైతంఎంతగానో ఉపయోగపడిందని, కోట్లాది మందికి జీవనాధారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగ రాములు, ఉయ్యాల సత్యనారాయణ, ముప్పిడి రమేష్, మలిశెట్టి సత్యనారాయణ, గట్ల శంకర్, మేతరి చంద్రయ్య, దాసరి సుదర్శన్, మడిశెట్టి శ్రీనివాస్, కీర్తి రాజు, నోముల రాజు, దర్జీ కార్మికులు పాల్గొన్నారు.

# హత్యయత్నం కేసు నమోదు.

## తాళ్ల గురిజాల ఎస్సై రమేష్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**

బెల్లంపల్లి రూరల్ తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురిపై హత్యయత్నం కేసు నమోదు అయినట్టు తాళ్ల గురిజాల ఎస్సై రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జనకా పూర్ గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ పై దుర్గం సాయి, దుర్గం సన్నీ, కోట బానేష్, మరొక వ్యక్తి కలిసి కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటంతో బాధితుని తల్లి దుర్గం యశోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని వినతి.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**



ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతులో వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి టిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ, అవినీతి తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి ప్రజా పాలన వైఫల్యమే అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోండి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**



జిల్లాలో రంజాన్ పండుగను ప్రజలకు శాంతియుత వాతావరణంలో సామరస్యంగా జరుపుకోవాలని, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల కేంద్రంలో అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి మండలాల తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ముస్లిం మత పెద్దలతో రంజాన్ పండుగ వేడుక నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. రంజాన్ మాసం, ఈద్-ఉల్-ఫితర్ పండుగ నిర్వహణ కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, రేషన్ ఇతర సౌకర్యాలపై శ్రద్ధ వహించాలని, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్, త్రాగునీటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రార్థన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా జరుగాలని, రంజాన్ మాసంలో ఏ ప్రాంతాలోనూ అనవసరమైన లోడ్ షెడ్డింగు అనుమతించకూడదని, ఇఫ్తార్, సెహ్రీ సమయాలలో నిరంతయారంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మసీదులు, ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలలో శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై సరైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, మార్కెట్, మసీదుల సమీపంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలందరు పండుగలను సామరస్యంతో శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**





ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు అన్ని జిల్లాలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు కమీషనర్ కృష్ణఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 5 నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వెలుతురు, ఫ్యాన్లు ఇతర ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నాపత్రలు, జవాబు పత్రాల తరలింపులో బందోబస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులలో పొందుపరిచిన సమాచారాన్ని రెవెన్యూ రికార్డులలో సరిచూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిబంధనలకు లోబడి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్చ్ 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు త్రాగునీటి ఏర్పాట్లు చేస్తామని, ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరీక్షలకు అనుగుణంగా ఆర్.టి.సి. అధికారుల సమన్వయంతో సమయానుసారంగా బస్సులు నడిపించేందుకు చర్యలు తీసుకుంటామని, పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య తరలిస్తామని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేత ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూముల క్రమబద్దీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పథకంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, మంచిర్యాల ఎ.సి.పి.ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ వద్దని కలెక్టర్ కు వినతి

## ఓపెన్ కాస్ట్ వ్యతిరేక జేఏసీ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**



బెల్లంపల్లి నియోజకవర్గంలో శాంతిఖని, శ్రావణ్ పల్లి ఓపెన్ కాస్ట్ చేయవద్దని శుక్రవారం ఓపెన్ కాస్ట్ వ్యతిరేక జేఏసీ పోరాట కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ ప్రకటించడం వల్ల బెల్లంపల్లి పట్టణానికే కాకుండా చుట్టుపక్కల దాదాపు 15 గ్రామాలకు ప్రజల జీవవైవిద్యాన్ని, విధ్వంసాన్ని సృష్టించదలచుకున్నదని అన్నారు. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. 1954లో ఏర్పడ్డ శాంతిఖని గని మొదలుకొని బెల్లంపల్లి పట్టణంలో అరడజను బొగ్గు బావులను బొగ్గునిక్షేపాలు, ఇంకా మిగిలి ఉండగానే అప్పటి పరిస్థితుల కారణంగా మూసివేశారని అన్నారు. వేలకోట్ల రూపాయల బొగ్గునిక్షేపాలు బెల్లంపల్లి పట్టణం కింద నిక్షిప్తమై ఉన్నాయని, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సింగరేణి ఎక్స్ప్లోరేషన్ అన్వేషణ విభాగం నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇప్పుడు ఉన్న కరెంటు డిమాండ్, బొగ్గు డిమాండ్ వలన ఈ అపారమైన బొగ్గునిక్షేపాలను వెలికి తీయడానికి పూనుకున్నారని అన్నారు. ఒకనాడు ప్రజా ప్రయోజనాలు, జాతి ప్రయోజనాల కోసం ఏర్పడ్డ ప్రభుత్వ రంగ పరిశ్రమలు, నేడు లాభనష్టాలు బేరిజు వేసుకుంటూ వ్యాపార దృక్పథంతో ముందుకెళ్తున్న తరుణంలో పాలకవర్గాలు, తీసుకొచ్చిన సంస్కరణ మూలంగా ప్రైవేటీకరణకు, కాంట్రాక్టీకరణకు, కార్పొరేటీకరణకు గురికాబడుతున్నాయని అన్నారు. ఈ ప్రాంతాన్ని నమ్ముకుని ఉన్న ప్రజానీకానికి, వారి బిడ్డలకు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం కోసం బెల్లంపల్లి ఓపెన్ కాస్ట్ తెరమీదకు సింగరేణి యాజమాన్యం తీసుకువచ్చిందన్నారు. ఓపెన్ కాస్ట్ ల వలన ఎటువంటి ఉపాధి అవకాశాలు రాకపోగా, పచ్చని పంట పొలాలు, తోటలు, వ్యవసాయ భూములు విధ్వంసం జరగడమే కాకుండా తీవ్రమైన పర్యావరణ విఘాతం కలుగుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతాయని, మట్టి గుట్టలతో ఆయా ప్రాంతాలు బొందల గడ్డలుగా మారిపోతాయని అన్నారు. పర్యావరణాన్ని, జీవన వైవిధ్యాన్ని, ప్రజలు జీవించే హక్కును ధ్వంసం చేసే ఓపెన్ కాస్టను ప్రభుత్వాలు రద్దు చేయాలన్నారు. భారీ స్థాయిలో విధ్వంసం లేని ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు వచ్చే అండర్ గ్రౌండ్ గనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓపెన్ కాస్ట్ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ నాయకులు ఠాకూర్ మణిరాం సింగ్, గోగర్ల శంకర్, జైపాల్ సింగ్, టి శ్రీనివాస్, సొమ్ము రాజయ్య, కొమ్ము లక్ష్మణ్, ధరణి సత్యనారాయణ, తుంగల శ్రీనివాస్, ఎం వంశీ, జగన్మోహన్ రెడ్డి, ఆర్ సోమేశ్వర్ రావు, టి స్వామి, పి సత్యనారాయణ, రాజనర్సు, కే ఓదేలు, ఆర్ అశోక్ గౌడ్, జె దేవరాజ్, కొలిపాక శ్రీనివాస్, గోవర్ధన్, పులగం తిరుపతి, టిడిపి దాసరి శ్రీనివాస్, బుల్లు మల్లయ్య, ఎండి అన్వర్, తుంగల సత్యనారాయణ, కె ఓదేలు, గోమాస రాజం, సముద్రాల మురళి పాల్గొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 28**



జిల్లాలో మార్చి 5 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో ఆర్.టి.సి. అధికారులు సమయానుసారంగా బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తపాలా, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి28( వెలుతురు):**

నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు వీరంగం సృష్టించారు. మండలంలోని సాతాపూర్‌లో ఫ్లెక్సీలు కడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికిపాల్పడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కొల్లాపూర్‌లో పర్యటించనున్న ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు అనుచరులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో బీఆర్ఎస్ నాయకుడు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జల పరమేశ్‌పై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని దవాఖానాకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం శుక్రవారం రాత్రి డిశ్చార్జ్ అయ్యారు. పరమేశ్‌ను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడి సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ చోద్యం చూస్తూ ఉండిపోయారని ఆరోపించారు.

# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్





సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు,పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధాని ని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు. తన ప్రసంగంలో మొదట గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్ ,ఆ తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం చెందిందో తెలిపారు. ఇదిలా ఉండగా.. తన బడ్జెట్ప్రసంగంలో డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకున్నారు మంత్రి. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయిందని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో.. సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారని సెటైర్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితం నుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు అతి త్వరలోనే ఉన్నాయంటూ పయ్యావుల కేశవ్ ఛలోక్తులు విసిరారు. అలాగే బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి ప్రస్తావించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన కామెంట్లను.. తీసుకుంటున్న చర్యలను ప్రసంగంలో తెలిపారు. చెత్త పన్నుపై అయ్యన్న కామెంట్లు గుర్తు చేయడంతో అప్పటి అయ్యన్న కామెంట్లను సభ్యులు చర్చించుకున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి తెలిపారు. అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు.అలాగే స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2కే కిలో బియ్యం పథకం గురించి కూడా పయ్యావుల బడ్జెట్‌లో ప్రస్తావించారు. కాలే కడుపునకు పట్టెడన్నం పెట్టేందుకు ఎన్టీఆర్ రూ. 2కే కిలో బియ్యం పథకం ప్రారంభిం చారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ పథకమే జాతీయ స్థాయిలో చట్టంగా మారిందని... అదే ఆహార భద్రత చట్టమని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఇకపోతే బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు, గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు, మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు, జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు,ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయింపులు చేశారు.

## రాజధానిని పట్టాలకు ఎక్కిస్తున్నాం



- అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు
- రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని
- తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు
- సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు పెద్ద పీట
- బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఎన్నికల హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ఏపీ ప్రభుత్వం తాజా బ్జడెట్ ద్వారా స్పష్టం చేసింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపడంతో 2025-56 ఏపీ బడ్జెట్ తొలిసారిగా రూ.3 లక్షల మార్కును దాటింది. సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. రాజధానిని పట్టాలెక్కిస్తున్నామని చెప్పిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఈ బడ్జెట్ అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలకు కార్యక్రమాలకు భారీ కేటాయింపులు జరిపారు. తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి కూడా నిధులు కేటాయించారు. ఏకంగా రూ.10 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. సంక్షేమానికి, వివిధ అభివృద్ధి పథకాలకు ఈసారి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేస్తున్నామని అన్నారు. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని, రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. గతేడాది రూ. 2.94. లక్షల కోట్లతో వార్షిక బ్జడెట్ ప్రవేశపెట్టగా ఈసారి బ్జడెట్ రూ.3 లక్షల 22 వేల 359 కోట్లకు చేరింది. వ్యవసాయ రంగానికి భారీగా కేటాయింపులు పెరిగాయి. అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఈసారి రూ.48,340 కోట్లను కేటాయించింది. గతేడాది బడ్జెట్ రూ. 43,402.33 కాగా ఈసారి కేటాయింపులు భారీ స్థాయిల పెరిగాయి. ఈసారి ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు ఉండొచ్చని అంచాన వేసింది. ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.23,260 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.16,739 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు రూ.18,848 కోట్లకు చేరాయి. మూల ధన అంచనా వ్యక్తం రూ.32,712 కోట్లు నుంచి రూ.40,635 కోట్లకు పెరిగింది. జలవనరుల అభివృద్ధి బడ్జెట్ రూ.16,705 కోట్ల నుంచి రూ.18,020 కోట్లకు పెరిగింది. పాఠశాల విద్యకు గతంలో రూ. 29,909కోట్లు ఈసారి కేటాయింపులు రూ.31,806 కోట్లకు చేరాయి. గత బడ్జెలో పరిశ్రమలు వాణిజ్యం రూ. 3,127కోట్లు కాగా ఈసారి రూ.3,156 కోట్లు కేటాయించారు. యువజన, సాంస్కృతిక శాఖకు గతంలో 322కోట్లు కాగా ఈమారు రూ.469 కోట్లకు పెంచారు. పోలవరానికి రూ.6,705 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమానికి గత బ్జడెట్‌లో రూ.39007 కోట్లు కేటాయించగా ఈసారి నిధులను రూ.47,456 కోట్లకు పెంచారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి వరుసగా గతంలో రూ.18497 కోట్లు, రూ.7557 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు ఎస్సీలకు రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేహానికి రూ.8,159 కోట్లకు చేరాయి. ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 11,314 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు, మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతికి పరుగులు పెట్టించేలా వివిధ విధాన నిర్ణయాలు ఉన్నాయని బ్జడెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చిందని అన్నారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందని వ్యాఖ్యానించారు. తెలుగు భాషాభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయింపులు చేపట్టిన విషయాన్ని వెల్లడించారు. కాలుష్య రహిత ఆంధ్రగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేపడుతున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

## విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో బీసీలకు 46శాతం రిజర్వేషన్లు కల్పించాలి : కవిత

**నాగర్‌కర్నూల్,ఫిబ్రవరి28( వెలుతురు):**

బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో వేర్వేరుగా 46 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. అయితే ఈ మూడింటికి సంబంధించి వేర్వేరు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు కవిత. నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచి నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలి. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు అని కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుల తడఖగా ఉంది. 2014లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలి. కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు..? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిస్తుందని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేది. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరం. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలి అని కవిత డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



- ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
- చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**అమరావతి,ఫిబ్రవరి28( వెలుతురు):**

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం


- రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు
- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దీనిని సభలో ప్రవేశపెట్టారు. ఇందులో రైతులకు శుభవార్త చెప్పారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఆయా రంగాలకు భారీగా కేటాయింపులు చేసింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అనుసం ధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయ రంగమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం చేపట్టామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని.. అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యంత్రాల రాయితీ, డ్రోన్ల రాయితీకి సంబంధించి భారీగా కేటాయింపులు జరిపారు. ఈ కేటాయింపుల వల్ల రైతులకు భారీగా మేలు చేకూరనుంది.వ్యవసాయ బడ్జెట్లో గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలను ప్రభుత్వం పేర్కొంది.ఎరువుల స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు,ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ.61 కోట్లు,వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు, 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని అన్నారు. అలాగే డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు,875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు.రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు., అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు., ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు., వ్యవసాయ శాఖకు రూ.12,401 కోట్లు., ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు., పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు,సహకారశాఖకు రూ.239.85 కోట్లు.పశుసంవర్ధక శాఖకు రూ.1,112.07 కోట్లు.,మత్స్య రంగానికి రూ. 540.9 కోట్లు కేటాయించారు. వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు కీలక ప్రసంగం చేశారు.ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే.. శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ను ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టారు.. ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టాం.. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం పై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్నారు.. వ్యవసాయం ప్రాథమిక రంగంగా గుర్తింపు ఉంది.. రాష్ట్రంలో భూమి కలిగిన వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వనున్నట్టు వెల్లడించారు.. ఇక, శాసనమండలిలో వ్యవసాయ బడ్జెట్ 2025-26 ను మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు..

cinema




# టాలీవుడ్‌లో బాలీవుడ్ దర్శకుడు ఎంట్రీ

అడివిశేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం డెకాయిట్. ఈ సినిమాకు షానీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. లవ్ రివేంజ్ డ్రామగా రాబోతున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఒక అప్‌డేట్ పంచుకున్నారు. ఈ సినిమాతో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా అనురాగ్ కశ్యప్ ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. అనురాగ్ ఇందులో స్వామిమాల ధరించిన పోలీస్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. తెలుగుతో పాటు హిందీలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అడివిశేష్ , మృణాల్ ఠాకూర్ మొదట ప్రేమికులుగా ఆ తర్వాత బద్ద శత్రువులుగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# సిద్ధార్థకు నాకు అస్సలు పడదు : థమన్

బాయ్స్' సినిమా టైంలో తనకు నటుడి సిద్ధార్థ్‌కి అసలు పడకపోయేదని సంగీత దర్శకుడు థమన్ వెల్లడించాడు. ఆది పినిశెట్టి కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం శబ్దం. ఈ సినిమాకి అరివళగన్ దర్శకత్వం వహిస్తుండగా.. థమన్ సంగీతం అందించాడు. వైశాలి సినిమాతో థమన్ సంగీత దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఇదే కాంబోలో శబ్దం సినిమా వస్తుంది. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు రాగా.. రీసెంట్‌గా ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గోన్న థమన్ నటుడు సిద్ధార్థ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థమన్ మాట్లాడుతూ.. ఈ సినిమా దర్శకుడు అరివళగన్ నాకు బాయ్స్ సినిమా అప్పటినుంచి తెలుసు. దర్శకుడు శంకర్ సార్ నన్ను చూసుకోమని అరివళగన్‌కి అప్పగించాడు. దీంతో మేమిద్దరం అప్పటినుంచి ఫ్రెండ్స్ అయ్యాం. అయితే ఈ సినిమా టైంలో నాకు సిద్ధార్థ్ గాడికి నాకు అసలు పడేది కాదు. వాడికంటే నేనే అప్పుడు ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకున్న. దీంతో ఒకసారి నా దగ్గరికి సిద్ధార్థ్ వచ్చి నేను హీరో అన్నాడు. అయితే ఏంటి నేను ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నా అనేవాడిని. అంతేగాకుండా.. సిద్ధార్థ్ కారవాన్‌లో ఉన్నప్పుడు కరెంటు ఆపేవాడిని. నీళ్ల పైప్ కట్ చేసే వాడిని అంటూ చెప్పుకోచ్చాడు.



# తల్లికాబోతున్న కియారా అడ్వాణీ



హీరోయిన్ కియారా అడ్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. 'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# ఎస్ఎస్ఎంబీ-29లో మహేష్ న్యూలుక్

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా అప్‌డేట్‌ల కోసం అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మహేశ్ కొత్త లుక్‌కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమౌళితో పాటు ఈ సినిమా కోసం మహేశ్ కూడా బాగా కష్టపడుతున్నారు. ఇప్పటికే జట్టు గడ్డం పెంచేసి లుక్స్ మొత్తం మార్చేసిన మహేశ్ తాజాగా జిమ్‌లో వర్కౌట్స్? చేస్తున్నాడు. అయితే మహేశ్ జిమ్‌లో ఎక్సర్‌సైజ్ అనంతరం అద్దం ముందుకు వెళ్లి తన లుక్‌ని చూసుకుని బయటకు వెళ్లే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో జుట్టు మొత్తం వదిలేసి రగ్గడ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. దీంతో ఈ వీడియో ఒక్కసారిగా సోషల్ మీడియాలో ట్రెండింగ్?లోకి దూసుకెళ్లింది. ఇక వీడియో చూసిన అభిమానులు బాబు కొత్త లుక్ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుండగా.. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది.




# వాణిజ్య ప్రకటనలను తెచ్చిన కష్టాలు

*కాజల్, తమన్నాలను విచారించనున్న పోలీసులు*

కాసులకు ఆశపడి స్టార్స్ చేసే కొన్ని ప్రకటనలు వారికి ఊహించని కష్టాలను కొని తెచ్చిపెడతాయి. ఇప్పటికే పలువురు హీరోలు, హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు కూడా ఇలాంటి సమస్యలలో చిక్కుకున్నారు. తాము ప్రచారం చేసే ప్రాడక్ట్‌తో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో ముందు ఊహించుకోకుండా వీరు ఆయా ప్రకటనల్లో పాల్గొనడమే ఇందుకు కారణం. నిజానికి బ్రాండ్ అంబాసిడర్ గా అంగీకార పత్రాన్ని సమర్పించేప్పుడే ఆ ప్రొడక్ట్ లేదా ప్రాజెక్ట్ వల్ల వినియోగదారులు నష్టపోతే తమకు సంబంధం లేదనే క్లాజ్ ను చేర్చికానీ కొందరు సైన్ చేయడం లేదు. కానీ అంతలోతుగా వివరాలను అధ్యయనం చేయకుండా చాలామంది హీరోయిన్లు రెమ్యూనరేషన్ కు ప్రాధాన్యం ఇచ్చి... వాణిజ్య ప్రకటనలు చేసేసి ఆపైన ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ఆ జాబితాలోకి కాజల్ అగర్వాల్, తమన్నా భాటియా పేర్లు కూడా చేరాయి. పుదుచ్చేరికి చెందిన ఓ సంస్థ క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడులు పెడితే అధిక లాభం పొందవచ్చంటూ కొందరిని తన బుట్టలో వేసుకుంది. దాదాపు పదిమంది ఈ సంస్థలో 2.40 కోట్లను మదుపు చేశారు. అయితే ఆ తర్వాత తాము మోసపోయామంటూ ఘొల్లుమంటున్నారు. ఈ విషయమై లాస్ పేట్టెకు చెందిన అశోకన్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సంబంధిత వ్యక్తులను పోలీసులు విచారించడం మొదలు పెట్టారు. ఈ సంస్థ 2022లో కోయంబత్తూరులో కార్యాలయం ప్రారంభించినప్పుడు అతిథిగా తమన్నా హాజరైంది. అలానే ఆ తర్వాత మహాబలిపురంలోని ఓ స్టార్ హొటల్ లో జరిగిన ప్రోగ్రామ్ కు కాజల్ వెళ్ళింది. ఇంతేకాకుండా ముంబైలోని ఒక ఓడలో భారీ పార్టీని సదరు సంస్థ నిర్వహించి, అక్కడ కూడా వేలాది మంది నుండి బోలెడంత డబ్బును సేకరించింది. ఇప్పటికే ఈ సంస్థకు చెందిన నితీశ్ జెయిన్, అరవింద్ కుమార్ అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ కార్యక్రమాలలో పాల్గొన్న కాజల్, తమన్నాలనూ కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారట. తమ సమయాన్ని లక్షల రూపాయల్లోకి మార్చేసుకుని, సొమ్ము చేసుకుంటున్న కథానాయికులు... ఇప్పుడు పోలీసుల విచారణ కోసం సమయం కేటాయించాల్సిన రావడం చిత్రమే.



# ప్రభాస్‌తో రెండు గంటలు సినిమా కష్టం..?




ప్రభాస్‌తో సింగిల్ సినిమా చేయలేకపోతున్నారా మన దర్శకులు..? రెబల్ స్టార్‌తో రెండున్నర గంటల సినిమా చేయడం అంత కష్టమా..? ప్రభాస్ డేట్స్ ఇస్తే చాలు.. కనీసం రెండు పార్ట్స్ ఉన్న సినిమానైనా చేయాలంటూ ముందుగానే బ్లైండ్‌గా ఫిక్స్ అయిపోతున్నారా..? అసలేం జరుగుతుంది..? మరి ఇప్పుడే సినిమా 2 పార్ట్స్‌గా రాబోతుంది..? ప్రభాస్‌తో పెద్ద స్పాన్ ఉన్న సినిమాలే కాదు.. పెద్ద కథలు కూడా రాసుకుంటున్నారు మన దర్శకులు. కనీసం 5 గంటల సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. బడ్జెట్ వర్కవుట్ అవుతుంది కదా అని.. ప్రతీ సినిమాను 2 భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే బాహుబలి 2 పార్ట్స్‌గా వచ్చింది.. కల్కి 2, సలార్ 2 సెట్స్‌పైకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభాస్ సినిమాలకు తక్కువలో తక్కువ 300 నుంచి 500 కోట్ల వరకు బడ్జెట్ పెడుతున్నారు నిర్మాతలు. అంత వర్కవుట్ అవ్వాలంటే 2 పార్ట్స్ ఉండాల్సిందే అంటున్నారు దర్శకులు. ప్రస్తుతం రాజా సాబ్, హను రాఘవపూడి ఫౌజీ సినిమాలను ఒకేసారి పూర్తి చేస్తున్నారు ప్రభాస్. ఇందులో రాజా సాబ్ 2 పార్ట్స్ సినిమాగా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వరసగా సీరియస్ సినిమాలు చేస్తున్న ప్రభాస్.. మారుతితో తక్కువ బడ్జెట్‌లో సరదా సినిమా చేయాలని రాజా సాబ్ షురూ చేసారు. కానీ రానురాను ఇది కూడా భారీ బడ్జెట్ అయిపోయింది. దీనికోసం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. దీనికి సైతం మారుతి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారంటూ టాక్ వినిపిస్తుందిప్పుడు. ఆల్రెడీ కల్కి, సలార్ సీక్వెల్స్ ఎప్పుడొస్తాయో క్లారిటీ లేదు.. ముందైతే స్పిరిట్ పూర్తి చేయాలని చూస్తున్నారు ప్రభాస్. అంతలోనే రాజా సాబ్ సీక్వెల్ కూడా అంటే కాస్త కష్టమే. అయినా ప్రతీ సినిమాను 2 పార్ట్స్‌గా చేయడమనే ఆలోచన మంచిది కాదనే వాదన కూడా వినిపిస్తుందిప్పుడు. మరి దీనిపై ప్రభాస్ దర్శక నిర్మాతలు ఏం ఆలోచిస్తారో చూడాలి.

# బన్నీతో దిల్‌రాజ్ సినిమా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో విడదీయరాని బంధం ఉంది. తొలి చిత్రం 'గంగోత్రి' తర్వాత అల్లు అర్జున్ తో 'ఆర్య' మూవీని నిర్మించి మంచి విజయాన్ని కట్టబెట్టాడు దిల్ రాజు. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్ లో 'పరుగు, ఎవడు, డి.జె. దువ్వాడ జగన్నాథమ్' చిత్రాలను బన్నీ చేశాడు. అప్పట్లోనే అల్లు అర్జున్ హీరోగా 'ఐకాన్ : కనబడుట లేదు' అనే సినిమా నిర్మించబోతున్నట్టు దిల్ రాజు ప్రకటించాడు. దానిని శ్రీరామ్ వేణు డైరెక్ట్ చేస్తారనీ అన్నారు. కానీ ఎందుకో అది మాత్రం పట్టాలెక్కలేదు. ఇటీవల విడుదలైన 'పుష్ప-2'తో బన్నీ ఇమేజ్ అమాంతంగా పెరిగిపోయింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ. 1871 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. అల్లు అర్జున్ తదుపరి చిత్రాలపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే... తాజాగా అల్లు అర్జున్... దిల్ రాజు బ్యానర్ లో సినిమా చేయడానికి పచ్చజెండా ఊపాడని తెలుస్తోంది. ఇది 'ఐకాన్' మూవీనేనా... లేక పోతే వేరే కథను తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అసలు ఇప్పుడున్న కమిట్ మెంట్స్ మధ్యలో దిల్ రాజుకు బన్నీ డేట్స్ ఇవ్వడమే పెద్ద విషయం అనీ అంటున్నారు. ఈ యేడాది దిల్ రాజు నిర్మించిన రెండు సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదల కాగా, మొదటి సినిమా నిర్మాతగా దిల్ రాజుకు చుక్కలు చూపించింది. రెండో సినిమా ఘన విజయం సా ధించి, దిల్ రాజు ప్రొడక్షన్ హౌస్ కు కొత్త ఊపిరిలూదింది. ఇలాంటి పరిస్థితుల్లో అల్లు అర్జున్... దిల్ రాజుకు డేట్స్ ఇవ్వడమంటే గ్రేట్ అని సినిమా వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇదిలా ఉంటే... 'పుష్ప-2' రేంజ్ మామూలుగా లేదనే విషయం మరోసారి ప్రూవ్ అయ్యింది. అమెరికన్ పాపులర్ షో 'ఎన్.బి.ఎ.' గేమ్ లో ఛీర్ లీడర్స్ ఏకంగా 'పుష్ప -2'లోని వస్తున్నాయ్ పీలింగ్స్ పాటకు స్టెప్పులేసి అలరించారు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది. ఇండియన్ సినిమా ఒకటి గ్లోబల్ స్టేజ్ లో ఏ పొజిషన్ కు చేరుకుందో చెప్పడనికి ఇదో గొప్ప ఉదాహరణ. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేసినా... అది సంచలనం అవుతుందనడంలో సందేహం లేదు.

## నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవం

● రామన్ ఎఫెక్ట్‌కు గుర్తుగా నిర్వహణ




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఏటా ఫిబ్రవరి 28ను జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భారతదేశం 1986లో ఈ రోజును జాతీయ విజ్ఞాన దినంగా అంగీకరించింది. చంద్రశేఖర్ వెంకటరామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజైన ఫిబ్రవరి 28 (1928) జ్ఞాపకార్థం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ ప్రభావం ఏంటంటే.. సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతిలోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలంగా కనిపిస్తుందని సి.వి.రామన్ సిద్ధాంతీకరించాడు. ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ప్రభావం అంటారు. కాంతి కిరణాలు ఒక ద్రవ పదార్థంపై పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది. అంటే కాంతి కిరణాల్లోని ఫోటాన్ కణాలు, ద్రవ పదార్థాల పరమాణువులపై పడి పరిక్షేపం చెందుతాయి. చాలా ఫోటాన్లు పడేటప్పటి పౌనఃపున్యంలోనే చెదిరిపోతే, కొన్ని ఫోటాన్లు మాత్రం అంతకు తక్కువ పౌనఃపున్యంతో పరిక్షేపం చెందుతాయి. అంటే పడిన కాంతిలో కొంత భాగం మాత్రం వేరే పౌనఃపున్యంతో చెదురుతుంది. ఇదే రామన్ ఎఫెక్ట్. దీన్ని కనుగొన్నందుకు ఆయన 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారు. అందుకు జ్ఞాపకంగా, గౌరవంగా ఉండేందుకు జాతీన విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకుంటాం.

## హరీశ్‌రావుపై మరో కేసు నమోదు



**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్‌రావు, ఏ-3 సంతోష్‌కుమార్, ఏ-4గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్‌ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అధికారులను నిర్బంధించిన రైతులు

**బోధన్ రూరల్,ఫిబ్రవరి28( వెలుతురు):**

రైతుల ఫిర్యాదుతో గ్రామానికి పరిశీలనకు వచ్చిన అధికారులను రైతులు నిర్బంధించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నిజాంసాగర్ డి 28 కెనాల్‌లో నీళ్లు రావడం లేదని ఫిర్యాదు చేయడంతో ఇరిగేషన్ అధికారులు కెనాల్‌ను పరిశీలించడానికి శుక్రవారం గ్రామానికి వచ్చారు. దీంతో ఆగ్రహించిన రైతులు నిజాంసాగర్ కెనాల్ నీటిని విడుదల చేసి వారం రోజులు కావస్తున్న కింది ఆయకట్టుకు నీళ్లు రాకపోవడంతో రైతులు ఇరిగేషన్ అధికారులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి తాళం వేశారు. నిజాంసాగర్ కెనాల్ నీరు చివరి ఆయకట్టు వరకు అందకపోవడంతో పంటలు ఎండుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయంలో తాళం వేశామని రైతులు చెప్పారు. విషయం తెలుసుకున్న బోధన్ రూరల్ సీఐ విజయబాబు, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి, సంఘటన స్థలాన్ని చేరుకొని రైతులతో మాట్లాడి సముదాయించారు.

## పనిఒత్తిడితో మనస్తాపంతో ఆర్‌టీసీ కండక్టర్ ఆత్మహత్య

**యాచారం,ఫిబ్రవరి28( వెలుతురు):**

పని ఒత్తిడి కారణంగా మనస్థాపానికి గురై ఓ ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది.సీఐ నందీశ్వర్ రెడ్డి, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. యాచారం మండల పరిధిలోని గాండ్లగూడ గ్రామానికి చెందిన కోరే అంజయ్య (40) ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా ఒత్తిడికి గురవుతున్నాడు. దీంతో ఆయన 15 రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మామూలు స్థితికి చేరుకున్నారు. అయితే గురువారం సాయంత్రం మళ్లీ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. దీంతో అతడిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆర్టీసీ అధికారుల ఒత్తిడితోనే అంజయ్య పలుమార్లు మానసికంగా ఇబ్బందులకు గురైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**



రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# యూటీఎస్ ద్వారా టికెట్ తీసుకుంటే 3శాతం క్యాష్‌బ్యాక్

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు




**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**

రైల్వే ప్రయాణికులకు అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం(యూటీఎస్) యాప్ ద్వారా టికెట్లు తీసుకుంటే 3 శాతం క్యాష్ బ్యాక్ వంటి సేవలు కల్పించింది దక్షిణ మధ్య రైల్వే. వినియోగదారుడికి అనుకూలమైన డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఊరెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు రావడం బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీ ఉండడం చూసిన కొందరు ఏటీవీఎం (ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషిన్)లను ఆశ్రయిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 2016లో హైదరాబాద్ జంట నగరాల్లో 26 సబర్బన్ స్టేషన్‌లలో జోన్ వారీగా యూటీఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రశేపెట్టింది. 2018 జూలైలో రైల్వేలోని అన్ని స్టేషన్లను యూటీఎస్ కవర్ చేస్తూ ప్లాట్ ఫాం ప్రయాణ టికెట్లు బుకింగ్ కోసం అన్ని నాన్-సబర్బన్ స్టేషన్లకు ఈ సౌకర్యం విస్తరించబడింది. ఆధునిక టికెట్ వ్యవస్థలో యూటీఎస్ యాప్ ప్రయాణికులకు సులువుగా మారింది. రైల్వేలో రిజర్వ్ చేయని టికెట్లపై ప్రయాణించే వారికి ఇదోక వరమని చెప్పవచ్చు. డిజిటల్ ఇండియా విధానానికి అనుగునంగా ఈ యాప్ నగదు రహిత లావాదేవీలను అనుమతిస్తుంది. అదే విధంగా ప్రయాణికులకు సులువుగా ఉండేందుకు ఆర్-వాలెట్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, లేదంటే ఇంటర్నెంట్ బ్యాకింగ్ వంటి డిజిటల్ మోడ్‌ల ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు. ప్రయాణికులకు ఇష్టం ఉంటే రూ. 20 వేల వరకు డిపాజిట్ చేసుకునే విధంగా సౌకర్యాల్ని కల్పించారు. ఆర్ వాలెట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసుకునే ప్రయాణికులకు రైల్వే యంత్రాంగం 3 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తున్నారు. ఆన్‌లైన్ టికెట్ల కొనుగోలు విషయంలో రోజు రోజుకు విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. యూటీఎస్ యాప్ ద్వారా 2023-24లో ఏప్రిల్ నుంచి జనవరి వరకు ఒక రోజులో 83.510 మంది ప్రయాణికులు సేవలు వినియోగించుకున్నారు. 2024-25 ఏడాదిలో ప్రతి రోజుకు 93,487 ప్రయాణికులు ఆన్‌లైన్ సేవలు వినియోగించుకున్న క్రమంలో 12 శాతం పెరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు దాదాపు రైలు ప్రయాణం కోసం ఇంటి నుంచే ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్‌లో యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని టికెట్ కొనుకుని సులువుగా రైలు ప్రయాణం చేయవచ్చు. లేదంటే ప్రయాణికులు నేరుగా బుకింగ్ కౌంటర్ వద్దకు వచ్చి కౌంటర్ల వద్ద యూటీఎస్ క్యూ ఆర్ కోడ్‌ను వినియోగించుకోవచ్చు.

# కిచెన్ వ్యర్థాలతో బయోగ్యాస్

### క్యాంపస్‌లోని హాస్టళ్ల నుంచి వ్యర్థాలతో ఉత్పత్తిని చేసేందుకు అధికారుల ప్రణాళికలు

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**



సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంపై జేఎన్‌టీయూ మరింత దృష్టి సారించింది. ఇప్పటికే సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీలో సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటుతో విద్యుత్ చార్జీలు గణనీయంగా ఆదా అవుతుండగా, త్వరలో హైదరాబాద్ క్యాంపస్‌లోని హాస్టళ్ల నుంచి వచ్చే కిచెన్ వ్యర్థాలతో బయోగ్యాస్‌ని ఉత్పత్తి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం వర్సిటీ ప్రాంగణంలో గౌతమి, కిన్నెర, మంజీరా, కమలానెహ్రూ వసతి గృహాలు ఉండగా, ఆయా హాస్టళ్ల నుంచి రోజుకు కనిష్టంగా 750నుంచి గరిష్టంగా 900క్వింటాళ్ల కిచెన్ వ్యర్థాలను మున్సిపాలిటీ డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. అయితే, ఆ వ్యర్థాలతో బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తే గ్యాస్ ఖర్చులు ఆదా అవడమే కాకుండా యూనివర్సిటీకి గ్రీన్ ఎనర్జీ క్రెడిట్స్ కూడా లభిస్తాయని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కాలేజీకి న్యాక్ అక్రిడిటేషన్, ఎన్‌బీఏ అక్రిడిటేషన్‌ల కోసం సమర్పించే దరఖాస్తులో గ్రీన్ ఎనర్జీ క్రెడిట్స్‌కు ప్రాధాన్యం ఉండడంతో ఆయా అక్రిడిటేషన్లు పొందేందుకు ఈ అంశం దోహదపడనుంది. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంలో భాగంగా బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చులో 50శాతం సబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. అయితే, ప్రస్తుతం భారీ ప్లాంట్లకు మాత్రమే అందిస్తున్న ఈ సబ్సిడీని చిన్న, మధ్యతరహా ప్లాంట్లకు కూడా అందించాలనే ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. కిచెన్ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలతో బయోగ్యాసను ఉత్పత్తి చేయడంతో పాటు, చివరగా వచ్చే వ్యర్థాలను కూడా కంపోస్టు ఎరువుగా మార్చితే మరింత ఆదాయం సమకూరుతుందని బయోగ్యాస్ ప్రొడక్షన్ అంశంపై పరిశోధన చేసిన జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థి శ్రీనివాస్ తెలిపారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వర్సిటీ ప్రాంగణంలో వెయ్యి కేజీల సామర్థ్యం కలిగిన ఎనరోబిక్ డైజేషన్ (బయోగ్యాస్ ప్లాంట్)ను ఏర్పాటు చేస్తే జేఎన్‌టీయూను జీరో వేస్టేజ్ క్యాంప్‌సగా మార్చవచ్చని పేర్కొన్నారు. యూనివర్సిటీ హాస్టళ్లలో కిచెన్ వ్యర్థాల నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తే ఏటా రూ. 4.32లక్షలు ఆదా అవుతుందని ఉన్నతాధికారులు ఒక అంచనాకు వచ్చారు. వెయ్యి కేజీల వ్యర్థాల సామర్థ్యం కలిగిన ప్లాంట్ ద్వారా రోజుకు 52కేజీల గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలవుతుంది. సగటున రోజుకు 3 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల వాడకానికి అయ్యే ఖర్చును రూ.3 వేల దాకా (సిలెండర్‌కు రూ.1,000చొప్పున) తగ్గించవచ్చు. నెలకు రూ.36వేలు ఆదా అవుతుండగా, ఏడాదికి రూ.4.32లక్షలు, ఐదేళ్లకు సుమారుగా రూ.22లక్షలు వ్యయాన్ని తగ్గించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా వర్సిటీలో బయోగ్యాస్ ప్లాంట్(ఎనరోబిక్ డైజేషన్)ను ఏర్పాటు చేస్తే పరిశోధక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆచార్యులు భావిస్తున్నారు.

# అధికారం ఇస్తే.. అభివృద్ధిపై కాక కక్షలపైనే కాంగ్రెస్ పాలన

- ఆలయాలకు కేటాయించిన నిధులు రద్దు చేయడం దుర్మార్గం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

**కొల్లాపూర్,ఫిబ్రవరి28( వెలుతురు):**



ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అభివృద్ధి చేయడం మానేసి బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడానికి కక్షపూరితంగా పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తామని టైం వచ్చిన రోజున వారి సంగతి తేలస్తామని ప్రతిపక్షాలపై దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. సింగోటంలో లింగాకారంలో లక్ష్మీనరసింహస్వామి వారు ఉండడం అన్నది చాలా ప్రత్యేకమైనటువంటి క్షేత్రంగా గమనిస్తూ ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దగ్గరికి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉంటారని మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేకమైన క్షేత్రం కోసం కేసీఆర్ రూ. 17 కోట్లు మంజూరు చేస్తే మరి ఆ దేవుడికి ఇచ్చిన డబ్బులు కూడా జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయడం అన్నది దౌర్భాగ్యం అన్నారు. ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు ఇంకొక ప్రభుత్వంలో కొనసాగాలని పేర్కొన్నారు. కానీ ఏదో ప్రజల మీద కక్ష కట్టినట్లు దేవుడిపై కక్ష కట్టి కేసీఆర్ ఇచ్చినటువంటి రూ. 17 కోట్లను క్యాన్సిల్ చేయించడం చాలా దారుణమన్నారు. తక్షణమే క్యాన్సిల్ చేసినటువంటి డబ్బుల్ని తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కోసం జూపల్లి కృష్ణారావు కృషి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడ్డటువంటి ఏ నాయకుడైనా సరే ఒక ఫేస్‌బుక్‌లో చిన్న పోస్టులు పెట్టిన లేకపోతే ఏదైనా నిలబడి ప్రశ్నించిన కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నటువంటి ఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని చంపడం కూడా జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా జూపల్లి కృష్ణారావు మంత్రివర్గంలో ఉన్నప్పటికీ కూడా పోలీస్ వాళ్ళ కేసు మీద పురోగతి లేకపోవడం అన్నది చాలా దారుణమని కేవలం ప్రభుత్వానికి హంతకులకు కొమ్ముగాస్తున్నారు తప్పితే ప్రజల పక్షాన మీరు నిలబడలేదని విమర్శించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రిగా వ్యవహారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పండే మామిడికాయలను దేశంలోని నలుమూలాలతోపాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి జరుగుతుంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి మార్కెట్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి ఎక్కడ కూడా కనబడడం లేదు.. పదేపదే ప్రభుత్వం ఊదరగొడుతూ రైతుబంధు రుణమాఫీ అని చెప్పారు. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఎక్కడ అమలు జరగలేదు. జనవరి 26 తేదీలోపు టకీటకీ మని రైతు భరోసా డబ్బులు పడతాయన్నారు. ఇప్పుడు మళ్లీ మార్చి 30 అని చెప్తున్నారు. కనీసం ఆ తేదీలోపైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. ప్రభుత్వము రైతులను, విద్యార్థులను ఆదుకుంటలేదన్నారు. ఇతర పార్టీ నాయకులపై కక్ష కట్టి వారిపై ఆగడాలకు పడుతున్నారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నిన్న రాత్రి సాతపూర్ గ్రామంలో ఇవాళ మీటింగ్ కోసం ఫ్లెక్సీ కడుతుంటే బీఆర్ఎస్ కార్యకర్త పరమేష్‌పై దారుణంగా 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కలసి దాడి చేశారన్నారు. నీతి నిజాయితీగా పనిచేసి కొట్లాడి తెలంగాణను తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్షాల మీద దాడి చేస్తే ఏమొస్తుందన్నారు. ముఖ్యమంత్రి మీ మహబూబ్‌నగర్ జిల్లా గడ్డ మీద నుంచి చెప్తున్నాను. మేము కూడా పింకు బుక్ మెయింటెన్ చేస్తాము. కార్యకర్తలపై నాయకులపై దాడి చేసిన వారి చిట్టా రాస్తాం మా టైం వచ్చినప్పుడు చెప్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్, దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూకంపాల గుర్తింపుపై అధ్యయనం చేసినందుకు

### అనుమల్ల శ్రీధర్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేసిన ఉస్మానియా యూనివర్సిటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**



భూకంపాలను ముందుగానే గుర్తించి, నియంత్రణా చర్యలకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసినందుకు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అనుమల్ల శ్రీధర్‌కు దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ అయినా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఓయూలో జియోఫిజిక్స్‌లో పీజీ పూర్తిచేసి, ప్రొ. రామరాజ్ మాథుర్ మార్గదర్శకత్వంలో రీసెర్చ్ స్కాలర్‌గా భూకంపాల గుర్తింపునకు అధునాతన పద్ధతులు, విపత్తు నిర్వహణ సంసిద్ధత వ్యూహాలను మరింత బలోపేతం చేయడంపై శ్రీధర్ అధ్యయనం చేశారు. దేశంలోని 'దక్షిణ అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్‌లో షాలో యాక్టివ్ ఫాల్ట్ సిగ్నేచర్‌లను గుర్తించే రిమోట్ సెన్సింగ్ జియోఫిజికల్ టెక్నిక్స్' అనే అంశంపై లోతైన పరిశోధన చేశారు. భూకంపాలు రాక ముందే గుర్తించడమే ఈ అధ్యయనం లక్ష్యం కాగా, పోర్ట్ బ్లెయిర్ భూకంపం తర్వాత అధునాతన ఫాల్ట్ డిటెక్షన్ పద్ధతుల అవసరాన్ని తన పరిశోధన ద్వారా చాటి చెప్పారు. జియోలాజికల్ సర్వే కోసం అయస్కాంత, విద్యుదయస్కాంత పరికరాలను ఉపయోగించి సరికొత్త విధానానికి రూపకల్పన చేయగా, దీనిద్వారా భూకంప అంచనా, విపత్తుల నిర్వహణకు అవసరమైన సమాచారాన్ని సేకరించే వీలు కలిగింది. తన అధ్యయనం ద్వారా ప్రభుత్వ సంస్థలు విపత్తు నిర్వహణ బృందాలను ముందుగానే అప్రమత్తం చేసే అవకాశం ఉంటుందని, అదేవిధంగా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను సంసిద్ధత వ్యూహాలను మెరుగుపరచడానికి కచ్చితమైన సమాచారంతో సన్నద్ధం చేయడానికి తోడ్పడతుందని శ్రీధర్ పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com